స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 ● సంచిక 54 | హైదరాబాద్ 26-2-63 మంగళవారం | 4 పేజీలు 7 నయాపైసలు

రాజమండ్రివద్ద గోదావరిపై రోడ్డువంతెన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రివద్ద గోదావరిమీద రోడ్డువంతెన నిర్మాణంవిషయం రైల్వేమంత్రిత్వశాఖ పరిశీలనలో ఉన్నట్లు నేడు రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ రైల్వేవ్యవహారాల స్థాయీ సంఘపు సమావేశంలో వెల్లడించారని తెలుస్తున్నది. ఈ సమావేశంలో రైల్వేబడ్జెట్‌లో మిగులు చూపబడినందుకు హర్షం వెల్లడించబడిందటకూడా. పాకిస్థాన్‌తో సంబంధాలు దిగజారిపోతున్న పరిస్థితిదృష్ట్యా అస్సాంలో రైల్వేల విస్తరణ కృషి అవశ్యతనుకూడా రైల్వేశాఖ ఆలోచిస్తున్నట్లాయన పేర్కొన్నారు.

61-62 లో తలసరి ఆదాయం రు. 293.4

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

మన దేశంలో జాతీయాదాయం ద్వితీయ ప్రణాళిక ప్రారంభ సం. 1955-56 లో రు. 10480 కోట్లు ఉండగా, 60-61 లో రు. 12750 కోట్లు, 61-62 లో రు. 13020 కోట్లు ఉన్నట్లు కేంద్ర అర్థ గణాంక సంస్థ విడుదల చేసిన 10 వ శ్వేతపత్రంలో తెలుపబడింది. అలాగే తలసరి ఆదాయం 55-56 లో రు. 237.8, 60-61 లో రు. 292.7, 61-62 లో రు. 293.7. ఉన్నదట- ఈ లెక్కలన్నీ 1948 49 నాటి ధరలుఆధారంగా గుణించబడ్డాయని కూడా తెలుపబడింది.

తట్టుస్థితితోనే సాయుధజాతిగా మనం రూపొందాలి

అభివృద్ధి పథకాలపై నాల్గోవంతుకోత

45కోట్లయినా రక్షణ కార్యకలాపాలకు వెచ్చించాలని బడ్జెట్ చర్చనందర్భంగా రాష్ట్ర శాసనసభలో సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 25

అభివృద్ధి పథకాలపై చేసేఖర్చులో 25 శాతం తగ్గించి రాష్ట్రప్రభుత్వం రు. 45కోట్లను రక్షణ సన్నాహాలకు సంబంధించిన కార్యకలాపాలపై వ్యయపరచాలని నేడు రాష్ట్ర శాసనసభ 1963-64 బడ్జెటుపై నాల్గురోజుల చర్చను ప్రారంభించినప్పుడు ఒకసభ్యుడుకోరాడు.

శాసనసభలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తూ వి. శ్రీకృష్ణ (కమ్యూ) గత రెండు సంవత్సరాలనుండి మన రాష్ట్రములో వరదలు కాటకాలు వివిధ తెగుళ్ళవల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గినందుకు ఆందోళనను వ్యక్తము చేశారు.

జాగిర్దార్లకు జమీందార్లకు నష్టపరిహారము చెల్లింపు నకై రు.1.42కోట్ల కేటాయించడాన్ని ప్రస్తావిస్తూ అధిక పన్నులభారంవల్ల రైతులు పేదతరగతి ప్రజలు నలిగిపోతుండగా ప్రభుత్వం చేరికిచ్చే నష్ట పరిహారాన్ని హాయిదా చేయడమో లేక తగ్గించడమో యెందుకుచేయరాదని ప్రశ్నించారు ఈ శాసనసభ్యుడు. గడచిన కొన్ని నెలలనుండి రాష్ట్రంలో నిరుద్యోగం ఇరవై పెరిగింది. ముఖ్యముగా బంగారు కంట్రోలు ఉత్తర్వుల్లో బడుగులకు స్వర్ణకారులు నిరుద్యోగులైనారు, ఇదేవిధముగా అత్యవసర పరిస్థితి పేరుచెప్పి రాష్ట్రప్రభుత్వము కొన్ని పాఠశాలల మూసివేసి 16 వందల ఉపాధ్యాయుల నిరుద్యోగంలో పడవేసింది అని శ్రీకృష్ణ అన్నారు.

ఈ బడ్జెట్‌లో మనం రాష్ట్ర పారిశ్రామికరంగ వెనుకబడిఉన్న స్థితిని తొలగించడానికి ప్రభుత్వం అనుసరించే విధానంలేక కార్యక్రమం ఏమిటో బోధపడటం లేదని పోచంపాడు శ్రీశైలముపథకాలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ ఎప్పుడు ప్రారంభింపబడుతుందో సూచనమాత్రంగానైనా తెలుపబడలేదని ఇవన్నీ రాష్ట్ర వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధికి అవసరమని వీరన్నారు.

ప్రభుత్వంచేపే రక్షణ కృషికి కమ్యూనిస్టుపార్టీ పూర్తిసహకారాన్ని ఇవ్వగలదని తెలిపారు. డిఫెన్స్‌పనిలో ఉన్న కమ్యూనిస్టు నాయకుల ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

సి. డి. నాయుడు (స్వ) చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన అత్యవసర స్థితిని బడ్జెట్ ప్రతిఫలించడం లేదన్నారు. బలమైన శత్రువుతో యుద్ధము చేయాల్సిన ఈ పరిస్థితిలో అభివృద్ధి కార్యక్రమాలగూర్చి మనంఆలోచించలేమని మనం కొన్ని త్యాగాలుచేయక తప్పదని అన్నారుదీరు. ప్రణాళికా వ్యయంలో కనీసం 25 శాతమైనా తగ్గించాలని ప్రభుత్వం రు. 40 నుండి 45 కోట్లయినా యుద్ధకృషికై అలాటు చేయాలని కోరారు. ప్రభుత్వము మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని బస్సు రవాణా జాతీయంచేయక బస్సు సర్వీసుల హక్కుపెట్టి పర్మిటేటు అపరేటర్లకివ్వాలని కోరారు. ఈ విధముగా అదనపు ఆదాయాన్ని సంపాదించవచ్చున్నారు.

శ్రీ నాయుడు ధనికుల నుండి రక్షణనిధికి విరాళాల వసూలుచేయాలన్నారు. వీరి ప్రజలు, మధ్యతరగతి వారు చాలానే రక్షణనిధికి విరాళాల ఇచ్చారని ధనికులే ఇంకా తగినంతగా ముందుకు రాలేదని అభిప్రాయపడినారు. పొరుగు రాష్ట్రాలలో పరిజలాల వివాద పరిష్కారానికయి శాసనసభసంబంధిత కమిటివిధివ్యవస్థచేయడం తగునని కేంద్రం మరియు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేసినటుల మన రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ఉద్యోగుల రిటైర్ మెంటు వయఃపరిమితిని పెంచాలని కోరారు.

శ్రీ కె. కెరెగళరావు (కాం) గిరిజనుల సంక్షేమసంస్థలు చిన్నతరహా పరిశ్రమలశాఖ ఖాదీబోర్డులాంటి సంస్థల మూసివేసి పొదుపు చేయాలన్నారు. ఆవిధగా ప్రభుత్వవ్యయాన్ని తగించవచ్చని చెప్పారు. పోచంపాడు, శ్రీశైలం తదితర ప్రాజెక్టులనిర్మాణానికి ప్రభుత్వం సమర్థమైన చర్యల తీసుకోవాలన్నారు.

ఆధికోత్పత్తి సాధనకై రైతులకు నీరు, విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనీ తగుపరపతి సౌకర్యాలు కల్పించాలనీ శ్రీ సి బాలిరెడ్డి (యు. డి. ఎఫ్) కోరారు. జాతీయరక్షణనిధివసూళ్ళకై అధికారినుండి సాధారణ జనసమూహం వరకూ టార్జెట్లు నిర్ణయించబడి బలవంతాన వసూళ్ళు సాగుతున్నాయని శ్రీ ఎస్.ఆర్.చాట్ల (కమ్యూ) ఆరోపించారు.

శ్రీ ఖాట్టంశ్రీరామ్మూర్తి (కాం) ప్రభుత్వోద్యోగుల సౌకర్యార్థం కొనుగోలుదార్ల సహకార సంఘాలు ఏర్పాటుచేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. బంగారము కంట్రోలు నిబంధనలవల్ల నిరుపాధికులయిన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయసౌకర్యాలు కల్పించాల్సిదిగా కూడా ఆయన కోరారు. శారద, చంపావతి ప్రాజెక్టులను చేపట్టి విశాఖపట్నంజిల్లాను అభివృద్ధికి తేవాలని కూడా ఆయన సూచించారు.

పొదుపుచర్యగా రిటెన్యూబోర్డులను రద్దుచేయాలని శ్రీ రాంగోపాల్‌రెడ్డి (ఎస్.డి)అన్నారు. శ్రీఉప్పలమాల్సూర్ (కమ్యూ) వివిధ స్థాయిల్లో జాతీయ రక్షణ కృషియందు కమ్యూనిస్టుల్ని వెలివేసినందుకు నిరసన తెలిపారు.

శ్రీ వి. రాగభూషణరావు (యు డి.ఎఫ్.) అమ్మకంపన్ను ఆదాయము పన్నుల ఎగవేత జరుగకుండా ధనికుల అకౌంట్లను ప్రత్యేకము ఆడిట్ చేసే చర్యను తీసుకోవాలని సూచించారు. శ్రీ పేటశాపయ్య (కాం) రైతులకు ప్రభుత్వం చేయూత నివ్వాలన్నారు.

అసెంబ్లీ తిరిగి 27వ తేదీ ఉదయం సమావేశమౌతుంది.

మద్యనిషేధం రద్దును కోరే కాంగ్రెసు వారు

పార్టీ నుండి వెల దినాలు సస్పెండు చేయాలని శ్రీ రాంగోపాలరెడ్డి సూచన

హైదరాబాదు, ఫిబ్ర 25

మద్యనిషేధం కాంగ్రెసు సంస్థ మూల సిద్ధాంతాలలో ఒకటి అయినప్పటికి యీనాడు దేశ అంతరాత పరిస్థితి సాకుగా మద్యనిషేధాన్ని రద్దుచేయాలని కోరే కాంగ్రెసు శాసనసభ్యులను శిక్షించాలనీ, శిక్షగా వారినివెలివేయాలనీ పాటు కాంగ్రెసు నుండి సస్పెండు చేయాలనీ నేడు శ్రీఎం.రామగోపాలరెడ్డి కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి సూచన చేశారు.

రాష్ట్ర శాసనసభలో బడ్జెటు ప్రతిపాదనలపై ఆయన మాట్లాడుతూ పై సూచన కావించారు. మద్యనిషేధాన్నిశాసనంగించాలని కోరుతూ రాష్ట్రములోని 116 మంది కాంగ్రెసు ఎం.ఎల్.ఏ.లు ముఖ్యమంత్రికి మెమోరాండము అందజేసిన విషయము పాఠకులు ఎరిగినదే.

మద్యనిషేధాన్ని రద్దు చేయాలని ప్రతిపక్షాలవారు అంటేగాని, శ్రీగౌతులచ్చన్న కోరితేగాని అర్థము ఉంది, కాంగ్రెసువారే ఆలాకోరడము ఆనందగతమని శ్రీ రాంగోపాల్ రెడ్డి ప్రస్తావించారు.

రాజ్యసభలో ప్రధాని శ్రీనెహ్రూ ఉద్ఘాటన

రాష్ట్రపతి ప్రసంగాభినందన తీర్మానామోదం

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

శాంతి లక్ష్యం విడవాడకుండా, తటస్థ నీతిని పాటిస్తూనే భారతదేశం చైనా ఉపద్రవాన్ని తట్టుకోడానికి సమర్థవంతమైన సాయుధ జాతిగా రూపొందాల్సి వస్తున్నదనీ స్నేహ రాజ్యాలు అందజేసే సహాయాన్ని స్వీకరిస్తూ భారతదేశం ముఖ్యంగా స్వయం శక్తిమీద ఆధారపడాలనీ మనకు సహాయపడుతున్న రాజ్యాలేవీ కూడా తటస్థ నీతి వదులుకోవాలనిగాని రక్షణ బాధ్యతలు తమ చేత ఉంచాలనిగాని కోరడంలేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

నేడు రాజ్యసభలో ఒక ప్రతికూల శబ్దంకూడా లేకుండా రాష్ట్రపతి ప్రసంగాభినందన తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది. అంతకు పూర్వం జరిగిన చర్చకు శ్రీ నెహ్రూ జవాబు ప్రసంగం కావించారు.

ఇండియా సైనిక కూటముల ద్వారా ఒప్పందాలకు దిగడంగాని ఇతర దేశాల ఆ దేశాలకు లొంబి రక్షణ వ్యవహారాలు నడుపుకోడంగాని సమేమీ కూడదని విషయమని కూడా ఈ సందర్భంగా ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు,

దేశ వ్యవహారాల్లో యావత్తు జాతిని ఉత్పత్తి కృషికి ఉన్ముఖం చేయడానికి శక్తిని కూడగట్టి సామ్యవాద స్వయాప సమాజాన్ని సాధించడం లక్ష్యంగాసాగిపోవాలని శ్రీ నెహ్రూ అన్నారు, హిందీ చీనీ భాయి భాయి నినాదాన్ని అపహాస్యం చేసేవారిని ఆయన హెచ్చరించారు. ఈవాటికి ఆ విషయంలో తప్పేమీ లేదు. ఏ దేశం బుద్ధి ఎలాఉన్నా అన్నిదేశాలతోనూ స్నేహంగా ఉండాలనే ఇండియా భావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. చైనాతో విరోధం సందర్భంగానైనా సరే ఒక దేశంతో కూటమి కట్టడం గానీ మరో దేశంతో విడిపోవడంగాని ఏమీ లేదని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణము కూడా క్రమంగా దూరమౌతున్నట్లాయనభావించారు. పాశ్చాత్యరాజ్యాల మధ్యను, కమ్యూనిస్టు రాజ్యాల మధ్యనూ కూడా సంబంధాలు తెడిసిపోతున్నాయనీ యీ విభేదాలు విస్తరించి పరిణామం సాగే సూచనలు కనిపిస్తున్నాయనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. రష్యా - అమెరికాసంబంధాలు బాగుపడుతున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు. హ్రస్వదృష్టితో స్వార్థప్రవృత్తితో మానవిక విలువలు లేని చైనా కమ్యూనిజంవల్ల ప్రపంచశాంతికి పెనుముప్పు వాటిల్లిందని ఆయన దురాశతోదిగంగా ప్రకటించారని శ్రీ నెహ్రూ తెలిపారు. ఇప్పట్లో ఇండియా- చైనా దౌత్య సంబంధాల్ని పరిష్కరించే ఆలోచనేమీ లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ వాటిని చైనా ప్రభుత్వం ఆమోదించడంలేదనీ, చైనా వాటిని విపరీతమైనవనికొట్టివేస్తూ భారతదేశం స్నేహరాజ్యాల సహాయాన్ని స్వీకరిస్తూ ఆత్మగౌరవం కృషిని పటిష్టం చేసుకొంటూ పోతుందనీ శ్రీ నెహ్రూ అన్నారు. చైనా వాటిని ప్రతిపుచ్చితే ఇండియా ఏమి చేయవలసి ఉంటుందో ఏ రీతిలో అన్నిటిలో పరిణామాలు రాగలదోతదనుగుణమైన కృషి సాగించడానికి కొలంబో ప్రతిపాదనలు అడ్డంకి కానేరవనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా పిక్కలపైదండయాత్రతరిపేట్లయితే దాని రక్షణకు అన్నివిధాలా ఇండియా సిద్ధంగాఉందనీ భూటాన్‌కు కూడా సహాయపడడానికి ఇండియా సిద్ధమేననీ శ్రీ నెహ్రూ రాజ్యసభలో చెల్లడించారు.

చైనాతో పాకిస్థాన్ సరిహద్దుఒప్పందంపై సంతకాలు చేసుకోవలచడము పూర్తిగా అక్రమమనీ అంటూ శ్రీ నెహ్రూ అందులో కాశ్మీర్ చర్చలు సాగుతున్న వాతావరణంలో యీ సమయంలో యీ ఒప్పందం తలపెట్టడం అనుచితమని పునరుద్ఘాటించారు-

ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోగలదంటూ శ్రీ నెహ్రూ ఈ యేడాది ఆహార ధాన్యాల ఉత్పత్తి దేశంలో 81 మిలియన్ టన్నులవరకు ఉండగలదన్నారు.

ఇయాన్ సేమలమవునుపరిశీలించిన టెక్నిక్‌లో ఉంచిన 300మంది కమ్యూనిస్టుల్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు కూడా శ్రీ నెహ్రూ చెల్లడించారు-

ఈ సాయంత్రం పార్లమెంటు సంప్రదింపుల కమిటి సమావేశము జరిగినప్పుడుకూడా ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో తాను ప్రసంగించిన అంశాలను పేర్కొని చైనా-పాకిస్తాన్ పరిష్కారం ఒప్పందం దృష్ట్యా పరిస్థితుల్ని తీవ్రంగా పరిశీలించవలసి ఉంటుందని తెలివినట్లు అవగతమౌతున్నది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భూటో పెకింగ్‌కు ప్రయాణమై వెళ్ళడం కలకత్తాలో జరిగే కాశ్మీర్ చర్చలను భగ్నంచేసే వైఖరి నాందిఅని శ్రీ నెహ్రూ చెప్పారు-

తమసమావేశంలోవివిధఅంతర్జాతీయ విషయాలుకూడా చర్చించబడ్డాయి-

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక వాగ్దానాల అమలునకు చర్యలు

కాంగ్రెసు ఎం. పి లతో కాంగ్రెసు అధ్యక్షుని సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

1962 ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసుసంస్థ ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుపరచడానికిగాను తీసుకోవలసిన చర్యల్ని గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య కాంగ్రెసు ఎంపీలతో రహస్యంగా సమాలోచనలు జరుపనున్నారు.

ఈ సమాలోచనలు 27 వ తేదీన మొదలవుతాయి. ముందుగా కాంగ్రెసు అధ్యక్షుడు అస్సాం, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ఎంపీలతో యీ సమాలోచనలు ప్రారంభిస్తారు.

.....

తిరుపతి దేవస్థానం ఆదాయం పర్యవేక్షణ

త్వరలో అసిస్టెంటు కమీషనర్ నియామకం

హైదరాబాదు, ఫిబ్ర 25

తిరుమలై - తిరుపతి దేవస్థానము ఆదాయాన్ని గురించిన వ్యవహారాలను పర్యవేక్షించడానికి త్వరలో రాష్ట్ర ప్రభుత్వము ఒక అసిస్టెంటు కమీషనర్‌ను తిరుపతిలో నియమిస్తుందని రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య నేడు తెలిపారు. పరిపాలనా పరమే తానుకాంచిన ఈప్రతిపాదనను ప్రభుత్వం ఇటీవలనే ఆమోదించినదని ఆయన ప్రస్తావించారు.

దేవాదాయశాఖ కిరీడన్న అన్ని దేవస్థానాల నుండి వస్తున్నట్లే తిరుపతి దేవస్థానం ఆదాయంలోకూడా ఒకటిన్నర శాతము మొత్తం దేవాదాయ శాఖకులభిస్తుంది.

సంప్రదింపుల కమిటి సమావేశము జరిగినప్పుడుకూడా ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో తాను ప్రసంగించిన అంశాలను పేర్కొని చైనా-పాకిస్తాన్ పరిష్కారం ఒప్పందం దృష్ట్యా పరిస్థితుల్ని తీవ్రంగా పరిశీలించవలసి ఉంటుందని తెలివినట్లు అవగతమౌతున్నది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భూటో పెకింగ్‌కు ప్రయాణమై వెళ్ళడం కలకత్తాలో జరిగే కాశ్మీర్ చర్చలను భగ్నంచేసే వైఖరి నాందిఅని శ్రీ నెహ్రూ చెప్పారు-

తమసమావేశంలోవివిధఅంతర్జాతీయ విషయాలుకూడా చర్చించబడ్డాయి-

నిరుపాధికులైన స్వర్ణకారులకు సహాయం

ప్రభుత్వం ఏమాత్రం పూనుకోజాలదని రాజ్యసభలో శ్రీ మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

బంగారం కంట్రోలు ఉత్తర్వులవల్ల నిరుపాధికులైన స్వర్ణకారులకు ధనసహాయం చేయాలన్న సూచనను నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి త్రోసిపుచ్చారు.

దేశంలో నిరుపాధికు లందరికీసహాయము అందజేయగల స్థితి యింకా మనదేశము చేరుకోలేదని శ్రీ మురార్జీ అన్నారు. మంగళసూత్రమయినా సరే 14 వన్నె బంగారాన్ని మించిన వన్నె బంగారములో తయారుచేయ బడడానికి కూడా ప్రభుత్వము ఏవిధంగా మాత్రంట్రోలు నిబంధనల్ని సడలించజాలదు శ్రీ మురార్జీ స్పష్టపరిచారు.

బంగారంమీద మోజువల్ల దేశంలో దానిహడావుడి పద్ధతులవల్లరకరకాల నష్టాలూ ఇబ్బందులూ ఏర్పడ్డాయని పేర్కొంటూ శ్రీ మురార్జీ ఈమోజు తగ్గిరిచడమే యీబంగారం నిబంధనల ముఖ్యోద్దేశమన్నారు. మంగళసూత్రాలనైనాసరేవలయినవి బంగారాన్ని వాడనీయరాదాలన్న ప్రశ్నకాయన ఇలాంటి మినహాయింపులు పరిశీలిస్తే అరొక అంతులేని వ్యవహారమైపోతుందన్నారు. పవిత్రత మున్నగు అంశాలమకూడా ప్రభుత్వం కాదనదలుచుకున్నప్పుడు శంకరాచార్యవంటి మతపీఠాధిపతుల్ని సంప్రదించాలన్న ప్రశ్నకాయన అవసరమన్నారు.

వార్సా నుండి శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రేగ్ ప్రయాణం

వార్సా, ఫిబ్రవరి 25

భారతవిదేశాంగశాఖప్రధానకార్యదర్శి శ్రీ ఆర్.కె. నెహ్రూ నేడు వార్సానుండి ప్రేగ్‌కు వెళ్ళారు.

పోలిష్ ప్రభుత్వం 1966-70 లో అమలుజరిగే భారతచతుర్థప్రణాళికకు ఇతోధిక సహాయం చేయడానికి సుముఖంగా ఉన్నట్లు ఆయన విలేకరులతో అన్నారు.

పారిశ్రామిక గృహ నిర్మాణ సహాయ పథకానికి ప్రాధాన్యం

గృహనిర్మాణ శాఖా మంత్రుల సమావేశం నిర్ణయాల సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

బొంబాయిలో యిటీవల జరిగిన గృహనిర్మాణ శాఖా మంత్రుల సమావేశం చేసిన ముఖ్యనిర్ణయాలను కేంద్ర నిర్మాణాలు, గృహాలు, పునరావాస కల్పన మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా యీనాడు రాజ్యసభలో ప్రకటించారు.

పారిశ్రామికగృహనిర్మాణసహాయ పథకము, ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా విశేష ప్రాముఖ్యము చెందివున్నందున ఆపథకం అత్యవసర పథకంగా పరిగణించి పారిశ్రామిక ఉత్పత్తులకు యిచ్చే ప్రాధాన్యాన్ని ఆ పథకానికి యివ్వాలి. ఆ పథకానికి ఆర్థిక ప్రాధాన్యము యివ్వాలని పరిణామశీల రచనా పంథాన్ని కోరాలి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వార్షిక ప్రణాళికలలో ఈ పథకానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలి.

పై పథకం క్రింద పారిశ్రామికులు నిర్వహించే గృహనిర్మాణ పథకాలకు అయ్యే ధరాన్ని సమకూర్చడానికి కేంద్ర రంగంలో ప్రత్యేక మొత్తము కేటాయించాలి.

రాష్ట్రప్రభుత్వాలు నూటికినూరు వంతులు వ్యయంతో నేరుగా నిర్మించడానికి బదులు పారిశ్రామిక గృహనిర్మాణ సహాయ పథకం క్రింద లభించే మొత్తములో 75 శాతముతో యజమానులే నిర్మించడాన్ని రాష్ట్రప్రభుత్వాలు ప్రోత్సహించాలి. లేక నూటికి 25 వంతులు రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వాలి. గృహనిర్మాణ కార్యక్రమాల రాష్ట్రప్రభుత్వాలకు కేటాయించిన మొత్తాలను రాష్ట్రాలుఇతర పథకాలకు మళ్లించరాదు; వినియోగించరాదు.

గృహ నిర్మాణ పథకాల కోసము ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించడానికి కేంద్రగృహనిర్మాణబోర్డు స్థాపన ప్రస్తుత అత్యవసరపరిస్థితిదృష్ట్యా ఆపు చేయబడింది. అట్టి బోర్డుకు జీవితబీమా కార్పొరేషను యివ్వజల్చిన 10 కోట్ల రూపాయలుకూడా గృహ నిర్మాణ పథకాల నిమిత్తము రాష్ట్రాలకు కేటాయించాలి.

(చివర పేజీ చూడుడు)

మార్చి 1 నుండి 15 వరకూ చేనేతవస్త్రం పైఅదనపురిబేటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

నిల్వలలో ఉన్న చేనేత వస్త్రాల అమ్మకాన్ని ప్రోత్సహించి తద్వారా చేనేత పరిశ్రమలకు సహాయం అందచేసే ఉద్దేశంతో మార్చి 1 నుండి 15 దినాలపాటు చేనేత వస్త్రాల అమ్మకముపై ప్రత్యేక రిబేటు సౌకర్యాన్ని నేడు కేంద్రప్రభుత్వము ప్రకటించింది.

మార్చి 1 నుండి 15 వరకూ జరిగే చేనేత వస్త్రపు చిల్లర అమ్మకాలపై రూపాయికి 5 న.పై.ల రిబేటు, టోకు అమ్మకాలపై రూపాయికి 8 న. పై.ల రిబేటును నేడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రత్యేక రిబేటు అని కూడా స్పష్టపరుపబడింది. అంటే వస్త్రము అమలులో ఉన్న చిల్లర అమ్మకాల 5 న. పై. రిబేటు, టోకు అమ్మకాల 8 న.పై.లు కాక అదనముగా యీ ప్రత్యేక రిబేటు వర్తిస్తుందన్న మాట.

అంధ్రప్రదేశ్ వర్కింగ్

జర్నలిస్టులయూనియన్ కార్యాలయం

లో 28 వతేదీ సాయంత్రం 4 గంటలకు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు బృందం సన్మాన సమావేశం జరుగుతుంది.

అమెరికానుండి 114కోట్ల ఋణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

భారతదేశాభివృద్ధిపంచవర్ష ప్రణాళికనిర్వహణకు పాత్రప్రజలకు ప్రత్యేకించి పరుగుల దిగుమతికి ఆర్థికసహాయం నిమిత్తం అమెరికా నుండి 840 మిలియనుడాలర్లు (రు. 114కోట్లు) ఋణ సౌకర్యం కల్పించే ఒక ఒప్పందాన్ని భారతప్రభుత్వం అమెరికాతో చేసుకున్నది. అమెరికా భారత ప్రభుత్వానికియిచ్చిన ఋణాలన్నిటిలోకి యిది పెద్దది.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ తాలూకు ఆర్థిక వ్యవహారాల విభాగంకార్యదర్శి శ్రీయుల్.వి.ఝా, భారతదేశంలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జాన్ కెన్నెత్ గాల్‌బ్రెత్ ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతవహించారు-

భారతదేశ సహాయక క్లబ్బు కృషియ ప్రణాళిక ద్వితీయ సంవత్సరానికి సహాయం చేస్తానన్న 495 మిలియనుడాలర్ల ఋణంలో పై మొత్తం ఒకభాగం. ఇనుముకలియని లోహాలు, ఉక్కు, రసాయనికాలు, రసాయనిక ఎరువులు, గంధకం, కరిదెన తెలాలు రబ్బరు, నల్లకార్బను, డిడిటీ, యంత్ర పరికరాలు, మట్టి తవ్వకం యంత్రాలు,రిఫాక్టరీలు,శకటాలు, యిసర విడిభాగాల దిగుమతికి ఈ ద్రవ్యం వినియోగించబడుతుంది. పూర్వపు ఋణాలవలెనే దీనిపైన వడ్డీలేదు. చెల్లించగా మిగిలిఉన్న మొత్తంమీద పాలుకు 3/4 శాతం ఋణంపీఠమాత్రం పుంటుంది దీనిని 40సంవత్సరాలలో డాలర్ల రూపంలో చెల్లించాలి. కిందటి సంవత్సరం అమెరికా భారతదేశానికి 220 మిలియనుడాలర్ల ఋణాలను యిచ్చింది. 1962, 63 సంవత్సరాలలో అమెరికా మొత్తం 460 మిలియనుడాలర్ల ఋణాలను యిచ్చింది.

పాల్వంచ వద్ద ధర్మల్ పవర్ స్టేషన్

కొత్తగూడెం, ఫిబ్రవరి 25

ఇక్కడికి 7 మైళ్ళ దూరంలోగల పాల్వంచవద్ద ఏర్పరచే ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రస్థలాన్ని జిల్లా కలెక్టర్ మరియు యితర అధికారులతో పాటు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రిని ప్రధాన ఇంజనీర్ ఎస్. ఎ. ఖాదర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ డి. రామచంద్రరావు ఆహ్వానించి ఈ విద్యుచ్ఛక్తి కేంద్ర వివరాలు తెప్పారు.

తొలుత ముఖ్యమంత్రి బేకరీ కెమికల్ ఫ్యాక్టరీని సందర్శించారు- కార్బన్ డై ఆక్సైడ్ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు- మేనేజింగ్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

గత పాల్గు సంవత్సరాలలో కొత్తగూడెం పట్టణం చాలా అభివృద్ధి చెందినదని రానున్న పదిసంవత్సరాలలో ఇంకా అభివృద్ధి చెందగలదని అభిప్రాయం ముఖ్యమంత్రి.

రాజ్యాంగపు 31వ సవరణకు సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

ప్లానింగ్ కమిషన్ సూచించిన విధంగా భూసంస్కరణల పరిపేక్షపెట్టుటకై రాజ్యాంగపు 31వ సవరణ సవరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని నేడు లోకసభలో ప్లానింగ్ మంత్రి శ్రీ టి.ఎల్.నందా తెలిపారు.

నేపాలీ సరిహద్దుప్రాంతాలకు భారత గస్తీదళాలు

పంపబడుతున్నాయని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

నేపాలీ చైనా భూభాగాన్ని ఆక్రమించిన ప్రాంతాలకు భారతదేశం తన సైనిక బలాలు పంపకుండా ఉండకోవడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

హేంబారుబారీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని భారతప్రభుత్వం ఈ విషయమై ఒకొక అడుగుముందుకు పోతున్నదని మన గస్తీదళాలను అక్కడికి పంపుతున్నామని అవసరమనుకున్నప్పుడు అస్సాం రైఫిల్స్‌ను సైన్యాన్ని పంపగలమని తెలిపారు.

చైనా ముందు జాగ్రత్తచేయగల ప్రమాదమున్నందున నేపాలీ పౌర పరిపాలనకు సుమారు ఇస్తున్న రక్షణ ఏమిటి? ప్రభుత్వం ఏ చర్యల తీసుకుంటున్నదని హేంబారుబారీ ప్రశ్నించాడు- మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ లోలంగో ప్రతిపాదనల అనుసరించిగూడా ధోలా, లాంగ్జూలు తప్ప నేపాల్ సరిహద్దువరకు మన సైన్యాలు పంపవచ్చునన్నారు-

తొలుత విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతిలక్ష్మీమీనన్ పి. కె. దేవ్ వేసిన ప్రశ్నకు జవాబిస్తూ నేపాలీ కైదీయుల ఉపసంహరణ తరువాత లోంగిలా, తవాంగు, జాంగో మెచుకా మధ్యగాంగు, గెల్లింగు, జాంగ్ కిబిటులలోపౌరపరిపాలనపునరుద్ధరింపబడిందని తెలిపారు చైనాకాళీ వేసిన ఈ ప్రాంతాలలో వారి గూఢచారులేమైనా ఉన్నారేమో తెలియదు అన్నారు.

రాజ్యాంగపు 81వ సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

ప్లానింగ్ కమిషన్ సూచించిన విధంగా భూసంస్కరణల పరిపేక్షపెట్టుటకై రాజ్యాంగపు 81వ ప్రకరణ సవరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని నేడు లోకసభలో ప్లానింగ్ మంత్రి శ్రీ టి.ఎల్.నందా తెలిపారు.

నగరంలోని స్వర్ణకారుల నిరశన దీక్ష

పరిశ్రమల్ని పారిశ్ర

మహర్షి దయానందునికి రాష్ట్రపతి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

స్వామి దయానంద మహర్షి గొప్ప సంఘసంస్కర్త, మేధావి అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ శ్రద్ధాంజలి సమర్పించారు.

రాష్ట్రపతి నిన్న ఆర్యసమాజ స్థాపకుడు మహర్షి దయానంద లోధోత్సవాల సమావేశంలో ప్రసంగిస్తూ వారి సేవాల స్వార్థాలతో విశేషాలతో కొట్టుమిట్టాడుతున్న మనకి నాటికి మహర్షి దయానందుని బోధనలు విలువైన మార్గదర్శకాలని ఆయన అన్నారు.

మనలో మనకున్న విభేదాలు, పరస్పర అసూయల వల్లనే గతంలో మనం దాస్యానికి గురయ్యాం. గతాన్ని ఆధారపరచుకొని గుణపాఠం నేర్వకపోతే తిరిగి గతాన్నే అనుభవించాల్సి వస్తుందని రాష్ట్రపతి హెచ్చరించారు.

జాతీయాభ్యున్నతి, సహేతుకతను జీవితంలో అవలంబించడమే తప్పు హేతువాదాన్ని భగవచ్ఛక్తిని తప్పు నిరాకరిస్తుంది. ఆధ్యాత్మిక ఆస్థిరతను దేశం ఎదుర్కొంటున్న కాలంలో మహర్షి దయానందులు అవతరించి రాజకీయ మతైక సాంఘిక సాంస్కృతిక భారతదేశావతరణకు తోడ్పడ్డారని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ తెలియపరిచారు.

ఈ లోధోత్సవ సమావేశాని ఢిల్లీ మేయర్ మార్కుండేయ. ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రభృతులు హాజరైనారు.

నేటి అత్యవసర పరిస్థితిలో విద్యాపాత్ర ప్రధానమైనదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 25

మనజాతీయవనరులను ఉత్సాహాన్ని, శక్తిని పొందాలంటే ప్రస్తుత అత్యవసరకాలంలో విద్యకింకపాత్రను వహించాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి పి.సి. సేన్ అభిప్రాయపడ్డారు.

"విద్యద్వారానే జాతీయ సమైక్యతను సత్యమార్గంలో పరిపోషించుకోగలము-విదేశీ పరిస్థితిలో విజ్ఞానాన్ని అభివృద్ధి పరచగలము- ప్రమాణతను దేశము పట్ల విశ్వాసాన్ని సృష్టించి క్రొత్త జీవాన్ని పొందించగలదు" అని పి.సి. సేన్ సూచించారు- వీరు జాతీయరక్షణనిధికి ప్రారంభోత్సవము చేస్తూ పై విధముగా పేర్కొన్నారు.

నేటి రాత్రి

విచిత్రవీరుడు

శా: రాజసులోచన, సూర్యకళ, యస్. యస్. ఆర్.

పాటలు: ఘంటసాల, సత్యం, లీల, జమునరాణి

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాదు

ఆటలు: 2-30. 6-30. 9-30

నేటి రాత్రి

సారథి స్టూడియోస్.

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ

రీగల్ అమర్

హైదరాబాద్ చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-15, 9-30.

—నవయుగ.

15వ వారం!

మహబూబ్ ప్రొడక్షన్స్ ప్రయివేట్ లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు-

గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-30, 9-30.

కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

శుభకృత్ సం॥ ఫాల్గుణ శు॥ తదియ
రా॥ 10-8 ఉ॥ గా॥ సా॥ 4-49
రా॥ వ॥ 8-30 మొ॥ 4-18 వరకు
రంజాన్ పండుగ
(శాలివాహన శకము: 7-12-1884)
26-2-1968 మంగళవారము

"ప్రాజ్ఞుడు రమించు నొక్కడ ప్రాజ్ఞుడు
పెక్కండ్రిడ బ్రీతి బరగ గగజేయుం బ్రాజ్ఞుడు
బలవంతుం డగుం బ్రాజ్ఞుడుకలహమునం
దొట్టుపడక తొలంగున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 ఫిబ్రవరి 1968

మంగళవారము

చైనా, పాకిస్తాన్ ఒడంబడిక

—(o)—

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మిస్టర్ భుటో కమ్యూనిస్టు చైనాకు బయలుదేరినట్లు పత్రికలలో వార్తలు ప్రకటితమైనవి. రెండు దేశాలమధ్య కుదిరిన సరిహద్దు ఒడంబడిక మీద సంతకాల పని పూర్తి చేయడానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి పెకింగుకు ప్రయాణమై వెళ్ళినాడు. పాకిస్తాన్ అధీనములో నున్న కాశ్మీర్ భూభాగము భారత దేశాంతర్భాగము; ఆభూభాగము మీద సార్వభౌమాధికారాలు భారత దేశానివి. భారత భూభాగమైన కాశ్మీర్ ప్రాంతమును పాకిస్తాన్ సాయుధబలాలు దురాక్రమణ కావించినవి. ఈ సత్యమును ఐక్యరాజ్యసమితిగూడ గుర్తించినది. పాకిస్తాన్ అన్యాయముగా ఆక్రమించిన యీ భూభాగాన్ని విడిచిపెట్టి వెళ్ళనిదే యేవిధమైన సంప్రదింపులు జరుపడాని చైనా భారతదేశము అంగీకరించగూడదు. కాని భారత దేశము అపరిమితమైన సహనాన్ని, ఔదార్యాన్ని ప్రకటించి కొద్దిరోజుల క్రిందట కాశ్మీర్ విషయాన్ని గురించి పాకిస్తాన్ తో చర్చించడానికి అంగీకరించినది. తత్ఫలితముగా రెండు దేశాలమధ్య మంత్రుల స్థాయిలో మూడుసమావేశాలు గూడ జరిగినవి. కాని పాకిస్తాన్‌కు యీ విధమైన శాంతి యుత సంప్రదింపులలో యేమాత్రము విశ్వాసము లేదని స్పష్టముగా వెల్లడియైనది. ఇందుకు కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాన్ కుదుర్చుకొనన్న సరిహద్దు ఒడంబడికనే ఉదహరించవచ్చును.

భారత దేశ భూభాగాన్ని గురించి పాకిస్తాన్, చైనా దేశాలు బేరసారాలకు దిగడము చాల అశ్చర్యకరమైనవిషయము. దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకొన్న పద్ధతిలో నున్నది ఈ సరిహద్దు ఒడంబడిక. చైనా, పాకిస్తాన్ దేశాలు రెండును భారత భూభాగాలను దురాక్రమణ చేసినవి. కమ్యూనిస్టు చైనా లద్దాక్‌లోని వేలమైళ్ళ ప్రాంతాన్ని దురాక్రమణ చేసినది; పాకిస్తాన్ 'ఆజాద్' కాశ్మీర్ పేర పిలువబడే భాగాన్ని పూర్తిగా కబళించినది. ఇప్పుడు యీరెండు దేశాలు పరస్పరము ఒడంబడికలు కుదుర్చుకొని, సంతకాలుచేసి, ముద్రలు వేసి తాము దురాక్రమణ చేసిన భూభాగాలను శాశ్వతముగా మింగివేయడానికి ప్రయత్నాలు జరుపుచున్నవి. ఇంతకంటె మించిన అంతర్జాతీయమైన బందిపోటు దొంగతనముగాని, సిగ్గుమాలిన చర్యగాని మరొకటి ఉండజాలదు. ఈ ఒడంబడికను కుదుర్చుకొనుచున్నసమయము, ఒడంబడికను రహస్యముగానుంచిపద్ధతి అమెరికాఅధికారులకు గూడ ఆందోళన కలిగించుచున్నది. కమ్యూనిస్టు నియంతృత్వపు ముష్కర పాలకులు మరియు సైనిక నియంతృత్వము కలిసి నడుపుచున్న దుష్ట పన్నాగాలకు మచ్చుతునక రెండురోజులలో కుదరనున్న పాకిస్తాన్, చైనా సరిహద్దు ఒడంబడిక.

శ్రీ విశ్వనాథకు అభినందనలు

కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించుట అత్యంత సంతోషకరమైన సంగతి. తెలుగు వారికి యిది మిక్కిలి ముదావహమైన విషయము. విశ్వనాథ వారి కవితా ప్రతిభకు యీ బహుమతి నీరాజనము వంటిది. విశ్వనాథ సత్యనారాయణగారి సాహిత్య సంపదవంతటిని దృష్టియందుంచుకొని యీ బహుమతిని యిచ్చుట జరిగినది. నిజానికి విశ్వనాథవంటి మహామనీషులకు అకాడమీ బహుమతుల అవసరములేదు; కేవలము బహుమతులకు సార్థక్యము కలుగుటకు, బహుమతులకు ఉన్నతమైన ఉత్కృష్టతను ఆపాదించుటకు మాత్రమే యింతటి సాహిత్య వేత్తలకు బహుమతి ప్రదానము చేయవలసియున్నది. ఇంతవరకు కేంద్ర అకాడమీ తెలుగు భాషారంగములో యిచ్చిన బహుమతుల నన్నిటిలోను యీ బహుమతి అత్యంతము అర్హమైనదనియు, ప్రశస్తమైనదనియు చెప్పవచ్చును. ప్రథమ పర్యాయముగా సృజనాత్మక రచనకు, నిర్మాణాత్మక సాహిత్యానికి సముచిత గౌరవము లభ్యమైనది. ఇదేదారిలో యిక ముందును అకాడమీ బహుమతులు యివ్వవలసియుండును. ఈ శుభావసరాన శ్రీ విశ్వనాథకు మా హృదయపూర్వక అభినందనలు.

ఇకరైలింజన్ చారిత్రక వస్తువు

మ్యూనిచ్, ఫిబ్రవరి 25

పశ్చిమ జర్మనీలోని మొత్తం రైలు మార్గము పొడవు 20 వేల మైళ్లు. ఇక పదేళ్లలో ఈరైలు మార్గముపైడి సెలు రైళ్ళుగాని, ఎలక్ట్రిక్ రైళ్ళుగాని పని చేస్తాయి. ఇప్పుడు ఆవిరి యంత్రంతో నడిచే రైలింజన్‌లు తారసపడుకుకుతప్పుకుంటాయి. అప్పుడే ఆవిరి ఇంజన్‌ల పరమోనాలు స్టీవెన్‌సన్ నాటినుండి నేటివరకు బయలెల్లడిన ఇంజన్‌ల ప్రతిరూపాలు మ్యూనిచ్‌లోని మ్యూజియములో ప్రదర్శించారు. అట్టి ప్రదర్శన ఒకటి మూలన్ బర్గులోని రైల్వేమ్యూజియంలోకూడ నిర్వహించారు. కొన్నిటిని మాత్రము ప్రధాన రైలుకూడలి కేంద్రాలలో ప్రదర్శనా వస్తువులుగా వచ్చేతరం వారికి జ్ఞాపకార్థానికిగాను ఉంచారట. (యు.పి-యస్)

గోవా ప్రజల హర్షం

బొంబాయి, ఫిబ్ర 25

గోవా, డామన్, డయ్యాంకు శాసనసభకు మంత్రిమండలిని ఏర్పరచే బిల్లు ఈమధ్య శాసనసభలో ప్రవేశపెట్టబడటంపై ఇక్కడి గోవా ప్రజలు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆదర్శగ్రామముంగా మక్పాల్ అభివృద్ధికి అన్న రంగాలలో కృషి

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, ఫిబ్ర 25

ఆర్మూరు తాలూకాలోఉన్న మొర్తాడ్ పంచాయత్ సమితికి చెందిన మొక్పాల్ గ్రామప్రజలు తమ గ్రామాన్ని జిల్లాలో మొదటి శేణిగ్రామంగారూపొందించవలెనని పూనుకొన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో ప్రజల సహకారం అధికంగా లభించుచున్నది. పంచాయత్ కమిటి పూనుకొన్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆర్థిక సాంఘిక శ్రమపూర్వక సహకారము ఇచ్చుచున్నారు. ఈ గ్రామంలో ఇండ్లపన్ను లేగాక ఇతరపన్నులుకూడా నూరు పంతులు వసూలుఅయినవి. పన్నుల ద్వారా గ్రామానికి రు. 2871.68 విస్తోదపు పన్ను ద్వారా రు. 4074.98 వసూలు అయినది. గ్రామంలోఉన్న అన్నిరోడ్లు పంచాయత్ ఖర్చుక్రింద శాక ప్రజల సహకారంచే 5485 అడుగుల పొడవు బాగుచేయబడినవి. రోడ్ల యిరువైపుక్కల మురికికాలువలు 2091 అడుగులపొడుకు నిర్మించబడినవి. గ్రామములో అక్కడక్కడ చెత్తకుండీలు కూడా ఏర్పాటుచేశారు. పదిహేను కుటుంబాలకు ఇండ్లు నిర్మించుకొనుటకు ప్రభుత్వముచే గ్రాంట్లు దొరికినవి. హరిజను కుటుంబాలకు రు. 1000 వారి వృత్తిని అభివృద్ధి పరుచుకొనుటకు సంక్షేమశాఖద్వారా లభించినది. హరిజనవాడలో రెండుబావులు బాగుచేయించారు. ఒకబావిని కొత్తగా నిర్మించారు. హరిజనులకు ఇండ్లు కట్టుకొనుటకు భూమినిఉచితముగా పంచాయత్‌వారు ఇచ్చారు. ప్రతి పాఠశాలను ఏర్పాటుచేసి విద్యాభివృద్ధికి శ్రద్ధ చూపుచున్నారు.

మధ్యాహ్నభోజన వసతిశాలల్లిన పరిసరములు పంచాయత్ ద్వారా సమకూర్చబడినవి. పారిశుధ్యతగూర్చి తగు జాగ్రత్త వహించుచున్నారు. విద్య అభివృద్ధి గురించిగూడ అతిశ్రద్ధ చూపుచున్నారు. ఈ గ్రామములోఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉన్నతపాఠశాలగా రూపొందించుటకు ప్రజలచే విద్యాకమిటిని ఎన్నుకొనారు. 22 వేలు విరాళములు వసూలు చేశారు.

స్థానిక రైతులు కిసాన్ సంఘ భవనమును శ్రమదానముచేసి ఏడు వేల రూపాయలను కూడబెట్టి నిర్మించుకొన్నారు.

వ్యవసాయమును నవీనపద్ధతుల ద్వారా చేయుటకు పంచాయత్ అన్ని విధముల సహకరించుచున్నది. మేలుజాతి విత్తనములు, జపాన్ పద్ధతి వరి నాటు, కంపోస్టుపిట్లు, పైరును రోగములనుంచి కాపాడుటకు మందులు ఇవ్వబడుచున్నవి.

గ్రామంలో ఆటలపోటీలుకూడ ఏర్పాటు చేయుచున్నారు, ఒక యూత్ క్లబ్ స్థాపించి జిల్లాస్థాయిలో పోటీజరుగునప్పుడు పాల్గొనుచున్నారు

గ్రామంలోఉన్న జనాభా రెండు వేలు. కుటుంబనియంత్రణ విధానాలు వేలవరకు సేకరించిపంపినారు. గవర్నర్ శ్రీయస్. యం. శ్రీనగేశ్ ముఖ్యాలీ మీదుగా వెళ్ళుచున్నప్పుడు గ్రామము తరపున ఒక మెమొరాండమును సమర్పించారు, అందులో గ్రామ అవసరాల గురించి తెలియపరచారు.

గ్రామంలో బాలంటరీ దళమును ఏర్పాటుచేసి 30 మందికి శిక్షణనిచ్చారు. గ్రామీణలేబర్ బ్యారికునుస్థాపించారు. ఈబ్యాంకుకుఅధ్యక్షులుగా పంచాయత్‌కమిటి అధ్యక్షులు శ్రీ జి. నర్సయ్య కార్యదర్శిగా శ్రీ వి. మల్లారెడ్డి కలరు.

గ్రామఅభివృద్ధికి అన్నివిధములుగా ప్రజలు, వ్యాపారస్తులు, రైతులుఇతరకులాలవారు ఐక్యముగా సహకరించుచున్నారు. ఈపంచాయత్ అధ్యక్షులు శ్రీ నరసయ్య అభివృద్ధికి గట్టికృషి చేస్తున్నారు.

స్థానిక ఉన్నతపాఠశాల బాలురు జాతీయరక్షణనిధికి రు. 85 లు విరాళముగా వసూలుచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుబ్రహ్మణ్యం శర్మ పాఠశాల సాధక బాధకాలు విద్యాకమిటీ వారికి చెప్పుచు వారినసహకారము తీసుకొనుచు పిల్లలకు ఏ లోటురాకుండాచూచుకొనుచున్నారు

ఈ గ్రామఅభివృద్ధికి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసువాళ్ళుకూడా తగుసహాయము చేయుచున్నారు.

బర్మాలో బ్యాంకుల జాతీయీకరణ

త్వరలో ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

పూర్తి సమాచారాన్ని సేకరించిన పిదప బర్మాలో బ్యాంకుల జాతీయీకరణగూర్చి ఒకటి రెండు రోజులలో ఆర్థికమంత్రి మురార్జీ దేశాయి ఒక ప్రకటన చేయగలడని నేడులోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు. రామేశ్వర శాంతి యాదవ్ వేసిన ప్రశ్నకు ప్రధాని పై సమాధానాన్ని చెప్పారు.

బాలలవిజ్ఞాన సర్వస్వం

మాస్కో, ఫిబ్రవరి 25

రష్యన్ సమాఖ్య ఉపాధ్యాయ శిక్షణ విజ్ఞాన పరిషత్తు బాలల విజ్ఞాన సర్వస్వాన్ని పది సంపుటాలుగ్రంథపరచింది. మానవ విజ్ఞాన సర్వశాఖలన్నిటి గురించి యీ పదిసంపుటాలలో నూ వ్రాయబడింది. వీటిని తయారు చేయడానికి నాలుగేళ్ళు పట్టింది, ఒక్కొక్క సంపుటం 5 లక్షల ప్రతులలో ముద్రించబడింది.

ఈ విజ్ఞాన సర్వస్వాన్ని తయారు చేయడంలో అనేకమంది ప్రముఖులు శాస్త్రవేత్తలు, రచయితలు, కళాకారులు, విద్యావేత్తలు-పాల్గొన్నారు. ప్రముఖ చిత్రకారులు ఇందులో చిత్రాలు రచించారు.

ఈ విజ్ఞాన సర్వస్వం ఉక్రేనియన్, జార్జియన్ భాషలలోకి తర్జుమా అవుతూంది చెకోస్లొవాకియాలో చెక్, స్లోవక్ భాషలలోకి అనువదిస్తున్నారు. తొలినాలుగు సంపుటాలు గ్రీసులో అనువదించబడి ప్రచురించబడ్డాయి. జపాన్‌లో దీని ప్రచురణకు పన్నాగాలు జరుగుతున్నాయి.

ఈ విజ్ఞాన సర్వస్వం 5 లక్షల ప్రతులు పరిపోవుకాబట్టి దీని రెండవ ముద్రణకు ప్రయత్నం జరుగుతూంది. కుటుంబంలో పిల్లలకు శిక్షణ, వృత్తి విద్య, పాలిటెక్నికల్ విద్యాపీఠిని గూర్చి తల్లితండ్రులకోసమై రెండు విజ్ఞాన సర్వస్వాలు తయారు చేయబడుతున్నాయి.

పుర్రెనుబట్టిరూపురేఖలు నిర్ణయించగల ప్రవీణుడు

నాస్కో, ఫిబ్రవరి 25

సుమారు కి॥శ. 1000లో అమెరికా తీరాలకు మొదట నౌకాయానం చేసిన యూరోపియన్లలో ఒకడైన లీఫ్ ఎరిక్సన్ పుర్రెనుబట్టి, రూపురేఖలను నిర్ణయించి ఆయనకల సమూనానుతయారు చేయవలసిందని సోవియట్ శాస్త్రవేత్తలు, నర్ జాతి శాస్త్రజ్ఞుడైన మిహాయిల్ గెరాసిమోవ్ నడిగారు. గత ఏడాది ఒకడేనిష్ శాస్త్రవేత్త, ఒక ప్రాచీనగాథ ఆధారంగా, లీఫ్ ఎరిక్సన్ సమాధిని కనుగొన్నారు. ఈ సమాధిలో 100 పుర్రెలుదొరికాయి. ఇందులో ఏది లీఫ్ ఎరిక్సన్‌లో నిర్ణయమయాక గెరాసిమోవ్ ఆయన తలనమూనా తయారుచేస్తాడు.

ఆయన ఇదివరకు యిలాంటివి చాలా తయారు చేశాడు, ఆయన జర్మన్ మహాకవి షిల్లర్, శామ్యెల్లేన్ తదితరుల తలలు తయారు చేశాడు.

దక్షిణధ్రువమండలం ఒకప్పుడు అటవీ ప్రాంతం

మాస్కో, ఫిబ్రవరి 25

సుమారు 10 కోట్ల సంవత్సరాల క్రితం దక్షిణధ్రువమండలం, మధ్య అక్షాంశాలలో ఎక్కడో సముద్రంలో వుండేదనీ, అది అడవులతో నిండివుండేదనీ సోవియట్ శాస్త్రవేత్త కాన్‌స్టంటిన్ మార్కోవ్ అభిప్రాయపడుతున్నారు. దీనికి సాక్ష్యాధారముగా కొన్ని చెట్ల అవశేషాలు కనిపించాయి. తరవాత యుగాలలో యీ భూభాగం క్రమంగా దక్షిణానికి జరిగిరింది. తరవాత మంచుశాశ్వతంగా ఏర్పడింది, ఈ మంచు పూర్తిగా కరిగిపోవడమన్నది ఎన్నడూ జరగలేదు,

....+....

భారతదేశంలోని యు. ఎస్. సంస్థలు

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థచే ఋణాలు

వాషింగ్‌టన్, ఫిబ్ర 25

యు.ఎస్. సంస్థలకు అనుబంధంగా కల భారతదేశములోని వ్యాపార సంస్థలకు తోడ్పడటానికి రు. 0.85 వేలఋణాలను అంతర్జాతీయఅభివృద్ధి సంస్థ మంజూరుచేసింది. భారతదేశములో విశ్రయింపబడిన అమెరికన్ వరుకులపై వచ్చిన డబ్బుతో ఈఋణాలు ఇవ్వబడినవి ఈఋణాలు లొగ్గుసడిగే యంత్రాలు గాస్కెట్లు యంత్రపరికరముల్ల ఉత్పత్తికి వినియోగింపబడుతవి.

భార్యను గాయపరచి మంగలి ఆత్మహత్య

ఏలూరు, ఫిబ్ర 25

మంగలి కత్తి మరియు కత్తెరతో గతరాత్రి 25 సంవత్సరాల వయస్సుగల మంగండ సీతారాములు అను మంగలి తన భార్యను పొడచి పలుగాయాలచేసి తాను అకత్తితో మెడకాయ కోసుకొని చచ్చాడు.

ఈ మంగలిభార్య ఆస్పత్రిలో చేర్పబడి కోలుకుంటున్నది-

వెయ్యి రూపాయల కాంగ్రెసు నిధి

ప్రతి పంచాయతి సమితిలోను సేకరించుటకు నల్లగొండ జిల్లాకాంగ్రెసు నిర్ణయం

నల్లగొండ, ఫిబ్రవరి 25

నల్లగొండజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈనెల 17 న జరిగినది, శాసనసభ్యులు, కాంగ్రెసు అధ్యక్షులు సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా హాజరైనారు.

జిల్లా రాజకీయ పరిస్థితులు, రక్షణ సన్నాహాలలో కాంగ్రెసువాదులునిర్వహిస్తున్న పాత్రను క్షుణ్ణముగా సమీక్షించబడినవి. జిల్లాలో కమ్యూనిస్టులు అవలంబిస్తున్న వైఖరి పోకడలగురించి చర్చించబడినది. అనంతరం కేంద్ర స్టేట్ మంత్రి శ్రీ బి.ఎస్. రాజార్ మృతికి సంతాపము తెలుపుతూ సామూహిక తీర్మానం చేయబడింది.

జిల్లా కమ్యూనిస్టుల చర్యలనుఅడుపు చేయుటకై గట్టిచర్యలు తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశములో ఒక తీర్మానం చేయబడింది. బ్లాక్ స్థాయికి చెందిన 8రక్షణ కమిటీలను ఒకే ఆర్.డి.ఓ. అధీనంలో ఉంచుటవల్లఈప్రాంతాల్లోరక్షణకృషి కార్యకలాపాలు చురుకుగా సాగటం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ పనికుంటువడిన తావులందు ఆయా ప్రాంతపు శాసనసభ్యులకు కమిటీనిర్వహణ బాధ్యతలను వప్పగించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ మరో తీర్మానం చేయబడింది.

గ్రామీణ వాణిజ్యపరిశ్రమలు, కార్మిక బ్యాంకులకు పరిణతిచెందిన స్కీములు జయప్రదంచేయుటకు కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సమావేశంలో తీర్మానం చేయబడినది. జిల్లా కాంగ్రెసు కార్యాలయ వ్యవహారాలను సమర్థవంతముగానిర్వహించుటకై సమావేశ పత్రులు నిశ్చయించారు. ప్రతి పంచాయతీ సమితి ప్రాంతములోను వెయ్యి రూపాయల చొప్పున కాంగ్రెసునిధి సేకరించాలన్న నిర్ణయం తీసుకోబడింది.

జగిత్యాలలో బొలుని దుర్మరణం

లారిపుట్ బోర్డు మీదపడ్డ ఫలితం

హైదరాబాద్, ఫిబ్ర 25

గత శుక్రవారంనాడు జగిత్యాలలో నిలబడిఉన్న ఒకలారి పుట్ బోర్డు ఆకస్మాత్తుగాఊడిమీదపడుటవల్లఅర్చిద్దు అనే 5 ఏండ్లబాలుడు దుర్మరణంపాలు అయినట్లు వేదిక్కడికి వార్త చేరింది.

ఈ పిల్లవాడు జగిత్యాల మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ మహ్మద్ జాఫర్ కిష్టీ కుమారుడని అతడు యింటిముందు ఆగిఉన్న ఒకట్రాన్స్‌పోర్టులారీ బాపులలో ఆడుకుంటున్నాడని వార్తలో తెలుపబడింది. అబాలుడు ఆలారీవద్దకు వెళ్ళి దాని పుట్ బోర్డును లాగుతూ ఆడుకోవటం ప్రారంభించాడనీ, ఆకస్మాత్తుగా పుట్ బోర్డుతొక్కెమునుంచి జారి తలమీద పడిన కారణాన తల పగిలి వెంటనే మృతిచెందాడని యిక్కడికిచేరినవార్తలో వివరించబడినది.

పాకిస్తాన్‌తో సంప్రతింపుల గూర్చి కేంద్రం వైఖరి

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

పాకిస్తాన్-చైనాలతో పరిహద్దుబంధం దము చేసుకుంటుండటంవలన కాశ్మీర్ వివాదంపై దానితో సంప్రతింపులు జరుపాలా లేదా అనేదానిపై నేడు లోకసభలో ప్రధాని తెలిపారు.

'పర్వదే పరిస్థితులబట్టి మేము నిర్ణయించగలం' అని ప్రధాని అన్నారు.

లద్దాక్‌లో చైనీయులు ఖాళీచేసిన ప్రాంతం

సివిల్ పోస్టులు ఏర్పరచనందుకు లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

లద్దాక్‌లో చైనా ఖాళీచేసిన ప్రదేశములందు భారతప్రభుత్వం ఇంకా సివిల్ పోస్టుల ఏర్పాటు చేయలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

చైనావాళ్లు "వాస్తవ అధీనరేఖ" అని చెప్పేరేఖ నుండి 2 మైళ్లలో మీటర్లు వెనక్కు వెళ్ళారని వారుఖాళీచేసిన ప్రాంతము ప్రస్తుతం సైన్యమండలము ఉన్నదని చైనీయులు అంటే శంకుండి ఉపసంహరించబడినా భారత ప్రభుత్వం ఎట్టి సివిల్ పోస్టులఏర్పాటు చేయలేదని లోకసభలో సభ్యులుచేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ తెలిపారు.

లద్దాక్‌లో చైనావాళ్లు చేసిన ప్రాంతములో పాంగాంకోలు భారతప్రభుత్వం ఏర్పాటు చేయుకపోవడానికి కారణం? ఎవరైనా నిరోధించారా? అని పాండ్. సి. రామన్ ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ: ఎవరూ మమను నిరోధించలేదు. ఆ చౌకీల ఏర్పాటు చేయవలసినది చేసిన నిర్ణయించలేనది సైన్యము. కాని సైన్యము అవశ్యకతలబట్టి చౌకీలు ఏర్పాటు చేయబడుతవి.

ఉస్మానియా ఇంజిన్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు ఫ్యాక్టరీలో తొలి ప్రోటోటైప్ టర్బోజెట్ ఇంజిన్ నిర్మాణం ఈ సంవత్సరాంతంలోగా పూర్తి అయి దాని పరీక్షలు జరుగుతుందని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్య నేడు లోకసభలో తెలిపారు.

అవతార్ మెహర్ బాబా

రష్యాలో విమానాలు



కారెం మానెగములలోని క్రొత్త (నూతన)బావిని యీచిత్రంలో చూడవచ్చు.

ఒరిస్సా రాష్ట్రంలోని సహజ సంపదలు

సత్వరమే అభివృద్ధిలోనికి తేవాల్సిన ఆవశ్యకత

భువనేశ్వర్, ఫిబ్రవరి 25

ఒరిస్సా రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యాసేవాక పూర్తి దేశం అభివృద్ధికొరకై ఒరిస్సా రాష్ట్రములోని సహజసంపదల వినియోగించుకోవాలని ఈ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా కోరారు.

ఒరిస్సా శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ ఖోస్లా ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇట్టి వనరుల వినియోగములోనికి తేవాలన్నారు. ఒరిస్సా ప్రస్తుతము చాలా వెనుకబడిన రాష్ట్రమైనా సహజసంపదలకు కొదవలేదని భూమి అడవులు ఖనిజసంపద జలం మత్స్య సంపద కావలసినంత ఉన్నదన్నారు- ఈ సంపదలన్నింటిని మదింపువేసి ఉపయోగంలోకి తెచ్చుటోవడం ప్రస్తుత కర్తవ్యమని అన్నారు.

నీటివనరులు విద్యుచ్ఛక్తిపరిశ్రమల అభివృద్ధి పరచుకున్నచే ఈ రాష్ట్ర ఆర్థికస్థితి మెరుగుఅవుతుందని ఖోస్లా తమ ప్రసంగంలో వివరించారు. ఈ నిమిత్తమయి సాంకేతిక శాస్త్రీయ విజ్ఞానశాఖల వ్యక్తులు కావాలన్నారు-

ప్రొగెసివ్ ఇంగ్లీష్ డిక్షనరీ

ఇంగ్లీష్ నేర్చుకోడానికి ఉపయోగపడే పుస్తకాలు

లండన్, ఫిబ్ర 25

ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో సత్వర విద్యాభివృద్ధి కృషిఫలితంగా తక్కువ ఖరీదు పుస్తకాలకు గిరాకీ ఎక్కువైనది- తక్కువ ఖరీదు పుస్తకాలను అవసరమున్న దేశాలకు పబ్లిష్ చేసే పథకమును బ్రిటిష్ ప్రభుత్వం ప్రారంభించి, ప్రముఖపరిచురణకర్తల సహకారంతో విశ్వవిద్యాలయాలకు ఉపయోగపడే పాఠ్యగ్రంథాలను పునర్ముద్రించి పబ్లిష్ చేస్తున్నది-

ఈ పథకాన్ని బ్రిటిష్ కేంద్ర సమాచార శాఖ అమలుజరుపుతున్నది- ఇంగ్లీష్ నేర్చుకోడానికి ఉపయోగపడే గ్రంథాల శ్రేణిలో ఇంతవరకూ తొమ్మిది సంపుటములను ప్రచురించినారు-

వాటిలోఒకటి ప్రొగ్రెసివ్ ఇంగ్లీష్ డిక్షనరీ- 16,400 పుటలుగల 18సంపుటాల అక్షరక్రమ ఇంగ్లీష్ డిక్షనరీని రు 800 లకు కొనగల అదృష్టవంతులు చాలా కొద్దిమంది మాత్రమేఉంటారు- అదేశాక ఆంగ్లపండితులకు మాత్రమే ఉపయోగపడుతుంది-

ఇంగ్లీష్ లాంగ్వేజ్ బుక్‌సొసైటి పథకంలో ప్రచురించిన ప్రోగ్రెసివు ఇంగ్లీష్ డిక్షనరీ ఖరీదు రు 1.40 మాత్రమే- 8,500 పదాలకు స్పష్టమైన, కచ్చితమైన అర్థాలూ, వివరణలూ, ఉచ్చారణపద్ధతి ఉన్నయ్- విద్యార్థులు పదజాలంవాడే కారణంగా పదే పదే తప్పులు ఈ డిక్షనరీని ఉపయోగించేవాడు చెయ్యడు- విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది-

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

బుధవారం ఫిబ్రవరి 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥6-30 సుప్రభాతం, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని 6-55 మాతృముత్తావళి, 7-00 తె-వా, 7-15 పత్రికాంశం, 7-20 వాద్యబృందము, 7-30 శాస్త్రీయ సంగీతం, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తిపాటలు, 8-30 ఎం- కేశవరావు: వయొలిన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 శాస్త్రీయుల శాస్త్ర క్రమం, (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 ఎస్-వి- దేశ్‌పాండే: భజన్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ లోకలకు, 7-00 తె-వా, 7-15 అదాబ్ - ప్రజాబ్- ఉర్దూకవి సమ్మేళనము- అక్బర్ ఇల్లాహాబాది సత్సంగము (హిందీ), వస్త్రీశ్వర్ విద్యాలంకార్, 7-30 ఉ-వా, 7-45 చిన్నకీ కూటనీతి ప్రసంగము (హిందీ) బన్‌కట్ లాల్ ఓఝా, 8-00 సమాంతర రేఖలు నాటిక రచన: శాను ప్రకాశ రావు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రసంగాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుండిరిలే, 9-30 ఢిల్లీనుండిరిలే, 9-45 సుగమ్ సంగీత్, 10-00 ఎస్.వి. దేశ్‌పాండే:భజన్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు ఎ వలె, 7-45 వార్తాప్రసార సమాప్తి.

80.12 మీ (4990 కిలోసై)

8-00 హైద్రాబాదు ఎ వలె, 9-00 వార్తాప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె 12-10 వేణువు: నిలయవిద్వాంసుడు- 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన: ఎం. కేశవరావు, వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వాటిక (సంస్కృతము (విజయవాడనుండిరిలే), 8-00 హైద్రాబాద్ ఎ వలె, 10-00 సంగీతామృతం, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, (హైద్రాబాద్ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తి గీతాలు 7-30 యస్- నరసింహులు 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ వలె, 9-00 వార్తాప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 శాంత దేశము: నైనా భూతము రూపకము 12-30 శాస్త్రీయుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 లలిత సంగీతము; ఎ- సీత, ఎ- సత్యవతి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 అమాత్య పదవి, 8-00 వాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విశాఖసంగీతం 8-45 ఆంగ్లములో, 8-55 ప్రసంగాంశము, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలితసంగీతం: ఎ- సీత, ఎ-సత్యవతి, 10-00 కె. రంగస్వామి, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రోదసి విశేషాలు

మూడవ రేడియేషన్ వలయ మున్నట్లు ధృవీకరణ

మాస్కో, ఫిబ్రవరి 25

అకాశంలో బాగా పైన మూడవ విద్యుత్‌కరణ వలయమున్నదని సోవియట్ అంతర్గ్రహ రాకెట్ "మార్స్-1"లోని పరికరాల సాయంతో ధృవీకరించబడింది. అది రెండవ విద్యుత్‌కణవలయానికి బాగా దూరంలో విద్యుత్‌కణ ప్రవాహాలను రికార్డు చేసింది.

ఈ మూడవవలయంలో, భూమికి కొంత వరకు సమీపంగా వున్న మొదటి రెండు వలయాలలోకంటె ఎక్కువగా విద్యుత్‌కణాలున్నాయి. అయితే యీవిద్యుత్‌కణప్రవాహవేగంతగినంత గాలేదు. కాబట్టి యీవలయం వల్ల అంతరిక్ష యాత్రికులకు ప్రమాదముండదని సోవియట్ శాస్త్రవేత్తల అభిప్రాయం.

మొదట యీ మూడవవలయం. సోవియట్ రాకెట్ల సాయంతో 1959 లో కనుగొన్నారు. ఈ వలయం భూమధ్య రేఖకు గరిష్ఠ దూరంలోనూ, ధృవాలకు సమీపంగానూ వుంది.



యాల్టాలో ప్రొత్తగా నిర్మించబడ్డ "చెర్నోమోరి" కానిలోరియానికి చెందిన ఒక దృశ్యము.



ముఖనోవ్ ఆయిల్ ఫీల్డ్సులో నిర్మించబడుతున్న మాసెఖది కార్మాగారంలో ఒకభాగం.

కాశ్మీరు సమస్యపై

కలకత్తా సంప్రదింపులు తుదివి

ఇకపోతే మధ్యవర్తిత్వ పరిష్కారాన్నిగూర్చి ఆలోచిస్తామని భూటో

కలకత్తా, ఫిబ్రవరి 25

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ చర్చలు కాశ్మీర్ సమావేశంతో ముగుస్తవని పాక్ విదేశాంగమంత్రి భూటో ప్రకటించాడు.

పెకింగుకు వెళ్ళుతూ డమ్ డమ్ విమానాశ్రయంలో కొద్దిసేపు మొన్న రాత్రి ఆగినప్పుడు తనను పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ కలకత్తాలో నూర్చి 12న ప్రారంభమయ్యే సంప్రదింపులు తుదివని కలకత్తా సమావేశములో కాశ్మీర్ సమస్యకు పరిష్కారము లభించనిచో పాకిస్తాన్ ఇక సంప్రదింపుల కొనసాగింపబోదన్నారు. పాకిస్తాన్ ఇప్పటికే కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కొన్ని కొత్త సూచనల చేసింది, మరికొన్ని చేయగలదుగూడా. భారతదేశముగూడా తమసమస్యా పరిష్కారానికి కొత్త ప్రతిపాదనలచేయాలి అని అన్నారు వీరు.

"పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్రత్యక్ష సంప్రదింపులు జరుగాలని కోరింది. ఒక వేళ ఈసంప్రదింపులు భగ్నమైతే మధ్యవర్తిత్వము లాంటి మరే ప్రత్యామ్నాయ పద్ధతినైనా పాకిస్తాన్ పరిశీలించగలదు" అని భూటో అన్నారు.

నైనా పాకిస్తాన్ చేసుకుంటున్న పరిహద్దు ఒప్పందప్రకారం కలకత్తాలో జరుగబోయే ఇండోపాక్ చర్చలపై పడగలదాని అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఈ ఒప్పందము ఇండియా పాకిస్తానులు రాజీకి రావడానికి ఆటంకం కాబోదన్నారు భూటో. నైనాతో చేసుకుంటే సరిహద్దు ఒప్పందము వివరాలేవో వీరువెల్లడించలేదు. కానినైనా పాకిస్తాన్‌ల మధ్య కొన్నిస్వల్ప అంశాలపై సమాధానాభిప్రాయము కుదరలేదని చెప్పారు. పెకింగులో తాము జరుపబోయే సంప్రదింపులందు ఇవి పరిష్కరించుకోబడుతాయన్నారు.

భూటో పాశ్చాత్యరాజ్యాలు భారతదేశానికి ఆయుధ సహాయాన్ని ఇస్తుండటాన్ని విమర్శించాడు. ఇంకా కాశ్మీర్ సమస్య పరిష్కారము కానందున ఈ సైనిక సహాయము తమకుగూడా అందోళనకారి అని చెప్పారు.

పాత లాంతరుకు కొత్త లాంతరు

స్టట్‌గార్టు, ఫిబ్ర 25

జర్మనీలోని గ్రామ ప్రాంతాల్లో ఘరానాగా దుస్తులు ధరించిన పెద్ద మనుషులు ప్రతి ఇంటికి వెళ్లి "మీ అటకమీద పనికిరాని వస్తువులుంటే చూపండి. అవి మీకు పనికిరావేమో గాని మాకు పనికి వస్తాయని" తిరిగి సేకరిస్తున్నారు- పాత బాగిపాత్రలు, పింగాణీ సామగ్రి, చిరిగిపోయిన చొక్కాలు, చెక్కిన సందుపాట్లు, పాతపెట్టెలుబీరువాలు, నాటుకుర్చీలు, పాత అలమారాలు, పాత విస్తోళ్ళు, ఖడ్గాలు వగైరా అనేకములైన పాతగిన్నెలు సేకరించబోతున్నారు- ఇటీవల మ్యూజియం అధికారులు అట్టి వస్తువులు తక్కువ ధరకు అమ్మివేయవద్దని ప్రజలకు హెచ్చరికచేశారు. (యు-పి-ఎస్)

ప్లాస్టిక్ పరిశ్రమలో కొత్త పద్ధతులు

హానోవర్, ఫిబ్రవరి 25

పరిశ్రమల్లోనూ, ఇంజనీరింగ్ వ్యవస్థలోను ప్లాస్టిక్ ప్రముఖపాత్ర వహించింది. మునిశితఇంజనీరింగు పరికరాల్ని గూడా పేడు ప్లాస్టిక్ పదార్థములోనే తయారు చేస్తున్నారు. కారీయంత్రాల్లో అనేకరకములయిన ఒత్తిడికి లోనయ్యేభాగాలు కట్టుదిట్టముగా ఉన్నాయా, లేవా అని పరీక్షించడానికి సుశిక్షిత పరికిలనలు జరిపేటప్పుడు పొరపాటులు జరగకూడదు. ఏమాత్రం తేడా ఉన్నప్పటికి ఫలితము దారుణముగా ఉంటుంది. ఇరవవరకు సుదీర్ఘమైన పరీక్షలు చేసేవారు వీటికి కాలహరణం ఖర్చుగా ఉండేది. ఇప్పుడు ఈ పరికిలనకు కొత్త విధానము కనిపెట్టారు. ఒకవేళ వస్తువులలో ఏదయినా లోపముంటే ఈకాలంలో మార్పు ఉంటుంది. ఈ పరీక్ష పరికరము మాటికి నూరుపాళ్ళు సరియైన వూచినిస్తుంది. (యు-పి-ఎస్-)

వి. హెచ్. ఆర్. గ్రంథాలయ ఆంధ్ర సాంస్కృతిక సభలు

విజయవాడ, ఫిబ్రవరి 25

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ తృతీయ ఆంధ్రసాంస్కృతిక మహాసభలు మార్చి7వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరుగుకవి.

గ్రంథాలయం నిర్వహించే నాటక, నాటిక, ఏకపాత్రాభినయం గీతికలలో ఆంధ్ర ప్రఖ్యాత హాస్యాహిక కళాకారులు ప్రదర్శించిన 19 నాటకాలనుండి 40 నాటికలనుండి 14ఏకపాత్రాభినయములనుండి 7నాటకాలు, 12నాటికలు 6 గీతికం ఏకపాత్రాభినయము, ప్రాథమిక పరిశీలనలోఎంపికచేయబడ్డాయి.

ఈ కార్యక్రమాలలో ప్రఖ్యాత సినిమానటులు శ్రీమతిసావిత్రిగణేశ్, జెమినిగణేశ్ పాల్గొంటారు. సాహిత్య కళారంగాలలోని ప్రముఖులు మహాసభలకు హాజరుకాగలరని తెలుస్తున్నది.

వైవేలి విద్యుత్‌కేంద్రం కెపాసిటీ పెంపుదల

ఢిల్లీ, ఫిబ్రవరి 25

సోవియట్ సహాయంతో నిర్మించబడిన వైవేలి విద్యుత్‌కేంద్రం కెపాసిటీని ఎక్కువ చేయడానికి ఒక సోవియట్-భారత ఒడంబడికపై యిక్కడ సంతకాలు జరిగాయి. ఈ కేంద్రం పెద్దది దీనికి తరవాత దాని కెపాసిటీ 350,000 నుండి 400.000 కిలోవాట్లకు పెరుగుతుంది.

అయూబ్‌ఖాన్‌కు సిలోన్ ఆహ్వానం

కరాచి, ఫిబ్రవరి 25

పాకిస్తాన్ వాణిజ్యమంత్రి పహీదుజ్జమన్ సిలోన్ ప్రభుత్వము తమ దేశాన్ని పర్యటించవలసినదిగా పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖానును ఆహ్వానించినదని తెలిపారు.

త్వరలో సిలోనుకు వెళ్ళి సిలోన్, పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందముపై సంతకాలు చేశాడు.

రక్షణనిధికి లక్ష90వేల విరాళం

రెవెన్యూ మంత్రికి

కరీంనగర్ జిల్లాలో సమర్పణ

హైదరాబాదు, ఫిబ్రవరి 25

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎన్-రామచంద్రారెడ్డి యీ నెల 21 నుంచి 24వరకు కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ఈసందర్భంలో ఆయనకు జిల్లా రక్షణకమిటీతరపున రక్షణనిధికి విరాళముగా రూ 1,90,000లు మొత్తము సమర్పించబడినది. ఈ మొత్తముతో జిల్లాలో రక్షణనిధికి వసూలు అయిన విరాళాల మొత్తము రూ 17,2,507 లకు చేరింది.

ఆయ్యదేవర కాళేశ్వరరావు వర్ధంతి సభ

హైద్రాబాదు, ఫిబ్రవరి 25

మాజీసభాపతి కీ.శే. ఆయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రథమవర్ధంతిసభ కాళేశ్వరరావు స్మారక సంఘం ఆధ్వర్యాన యీనెల 27వ తేదీ సాయంత్రము 5-30లకు హిమాయత్‌నగర్‌లోని ఉద్యానవనంలో జరుగుతుంది. రాష్ట్రఆరోగ్యశాఖమంత్రి శ్రీ వైశివరామప్రసాద్ సభకు అధ్యక్షతవహిస్తారు. శ్రీయుతులు కొంజాతివెంకటరంగారెడ్డి, మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీమతి టి-ఎస్-పద్మాలక్ష్మి ప్రశ్నలు సభలో సంధిస్తారు.

ప్రైవేటు సర్వేలలో ప్రయాణీకుల ఇబ్బందులు

నిజామాబాద్, ఫిబ్ర 25

నిజామాబాద్ నుంచి పలు గ్రామాలకు ప్రయివేట్ యాజమాన్యములో బస్సు సర్వీసులు నడుచుచున్నవి. ఇట్టి సర్వీసులు నిర్ణీతకాలములో నడుచుట లేదనీ, ప్రభుత్వము నియమించిన పిట్టకన్న రెండిమడ్డు మందిని నింపుకొని ప్రయాణీకులను ఇబ్బంది పెట్టుచున్నారని తెలుస్తున్నది.

కొన్నిసర్వీసులు దారిలో చెడిపోవుచున్నవి. నిజామాబాద్‌లో ఆర్.టి.ఓ. మరియు వెహికిల్ ఇన్స్పెక్టర్ కరీడ్లు మూసుకొని కూర్చున్నారా? అని కొందరు ప్రయాణీకులు మా విలేఖరితో అన్నారు. పర్యవేక్షణము, జిల్లా కలెక్టర్ ఇట్టి విషయముపై తగుచర్య తీసుకొనవలయునని ప్రయాణీకులు కోరుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యుత్ శాఖ

కొత్తగూడెం థర్మల్ స్కీమ్

టెండర్ నోటీస్ ఎస్ ఇ/కె టి ఎస్/5

దిగువ సూచారించిన పనులకు 29-3-1963 సా॥ 3-0 గం॥ సూపరింటెండింగ్ ఇంజనీర్, కొత్తగూడెం థర్మల్ స్కీమ్, కొత్తగూడెం (ఖమ్మం జిల్లా) వారికి అందునట్లు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	మనులు అంచనా విలువ రు. (లక్షలు)	టెండర్ సెక్యూరిటీ రు.	టెండర్ పత్రాలు అమ్మే తేదీ	పనులు పూర్తి చేయుటకు గడువు
(1)	పాల్వంచ (కొత్తగూడెం తాలూకా) వద్ద 2" F" పైప్ 8 బ్లాకుల నివాస గృహముల నిర్మాణం	1.80	10-20	4,500/-	4 మాసములు
(2)	పాల్వంచ (కొత్తగూడెం తాలూకా) వద్ద 2" G" పైప్ 40 బ్లాకుల నివాస గృహముల నిర్మాణం	4.80	15-80	12,000/-	8 మాసములు

(2) కంటాక్టు స్వరూపం- లమ్సం.

(3) టెండర్ స్పెసిఫికేషనుల వివరములు, ఫారములు డ్రాయింగ్సును, సూపరింటెండింగ్ ఇంజనీర్ కొత్తగూడెం, థర్మల్ స్కీమ్, కొత్తగూడెం నుండి పైన పేర్కొనబడిన ఖరీదు చెల్లించి 5-3-63 తరువాత ఎప్పుడైన పనిరోజులలో పొందవచ్చును. (టెండర్ సెట్టు పోస్టుద్వారా పంపబడదు.)

(4) పైన పేర్కొనబడిన డిపాజిట్ పైకమును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక వాటి యొక్క పనిజరిగేచోటైన లేక ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ ట్రెజరీలో.

"కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన డిపాజిట్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కొత్తగూడెం థర్మల్ స్కీమ్ పద్దు పైన రెవిన్యూ డిపాజిట్లు పద్దుక్రింద చెల్లించవలెను."

చలాన్ ఒరిజినల్ రసీదును టెండర్‌వెంట జతపరుచవలెను.

(5) టెండర్లు 29-3-1963 సా॥ 4-0 గం॥ సూపరింటెండింగ్ ఇంజనీర్ లేక వారిచే నియమించబడిన వారిచే హాజరయిన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్)

కొత్తగూడెం థర్మల్ స్కీమ్.

6వ సంయుక్త వారం

ఏ. వి. ఎమ్స్:

మన మాట

తా: సాధన, కిషోర్‌కుమార్, కుమారి జాక్, ఓంప్రకాశ్, ప్రాణ్.

దిల్‌షాద్ & మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 8-15, 6-30, 9-30.

శివ వారము:

విజయ- పాన్మకొండ మోహన్- వరంగల్

మరియు రమేష్-నిజామాబాద్.

—అన్నపూర్ణా పిక్చర్స్ (1962) విడుదల.

6వ సంయుక్త వారం

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.

సాగర్- హైద్రాబాద్ మనోహర్-సికింద్రాబాద్

ఆటలు:- 2-45, 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల.

ఈద్ శుభాభినందనలు

8వ సంయుక్త వారం

ఎల్. వి. లక్ష్మణ్స్:

అన్న-నక్కి

సంగీతం: శంకర్ జైకిషన్

తా: దేవానంద్, సాధన, సంధ్యారాణి, అన్‌వర్, ముకి.

ఐసంత్ & అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్.

ఆటలు: 8-15, 6-30, 9-30.

మరియు హాబీబ్- (వాండెడ్) చంద్రకాంత్- రాయ్‌చూర్

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ఈద్ ముబారక్

15వ సంయుక్త వారం!

ఈగల్ ఫిల్మ్స్:

★ ప్రొఫెసర్ ★

(ఈస్ట్‌మన్ కలర్)

తా: షమ్మికపూర్, కల్పన, పద్మిణీ చౌదరి, ప్రతిమాదేవి, లలితా పవార్.

సంగీతం: శంకర్ జైకిషన్. నిర్మాత: ఎఫ్. సి. మెహర్ దర్శకత్వం: పేథ్ టాండన్.

రాయల్-హైద్రాబాద్

రెండు శో ఆటలు: 9-00, 6-15, 9-30.

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

PROFESSOR

నేషనల్ అండ్ గ్రిండ్లేస్

సర్వదా మీ సేవకు సంసిద్ధం

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌వారి సమగ్రమైన బ్యాంకింగ్ సర్వీసు ఇప్పుడు ఒక్క ఇండియాలో 40 బ్రాంచీల ద్వారా విస్తృతం చేయబడింది. ప్రతి బ్రాంచి అతి పెద్ద ఖాతానుగాని, అతి చిన్న ఖాతానుగాని సమర్థంగా నిర్వహించగల స్థితిలో కలదు.

మీ స్థానిక బ్రాంచికి వెళ్ళి అది ఎంత సమర్థంగా నిర్వహించబడుతున్నదో చూడండి. మీ బ్యాంకింగ్ సమస్య ఏది అయినా నేషనల్ అండ్ గ్రిండ్లేస్ మీకు సముచితమైన సలహా నివ్వగలదు.

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది — మెంబర్ల బాధ్యత పరిమితం

హెడ్ ఆఫీసు: 26, బిషప్‌స్గేట్, లండన్ ఇ.సి.2.

హైదరాబాద్‌లో బ్రాంచి: అబిడ్ రోడ్

NGB/50 TEL

భారతీయ భాషలలో 250 ఫిల్మ్‌లు

బ్రిటన్ నుంచి సప్లయ్

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

బెంగాలీ, గుజరాతీ, హిందీ, మలయాళం, మరాఠీ, తమిళం, తెలుగు భాషలలోకి డబ్ చేసిన 250 ఫిల్మ్‌లను బ్రిటన్ కేంద్ర సమాచారశాఖ నుంచి విదేశాలలోని బ్రిటన్ సమాచారశాఖ శాఖాలయాలకు పంపించనున్నారు. 1963-64 లో మొత్తం 750 ఫిల్మ్‌లను తయారుచేశారు. టెలివిజన్, సినిమాలలో చూపించవచ్చు వీటిని. అయిదు నిమిషాలలో చూపించే ఫిల్ములూ, గంటపట్టే ఫిల్ములు కూడా ఉన్నవి వీటిలో. విజ్ఞానాభివృద్ధికి ఉపయోగపడే ఫిల్ములూ, వినోదం కలిగించే ఫిల్ములూ ఉన్నవి వీటిలో.

ముఖ్యంగా మూడు రకాల ఫిల్ములు- బ్రిటన్ గురించి తెలియజేసే ఫిల్ములూ, కామన్ వెల్త్ విషయాలు తెలియజేసేఫిల్ములూ, అంతర్జాతీయ సంఘటనలను చూపించే ఫిల్ములూ.

కామన్ వెల్త్ ఫిల్మ్‌లలో ఒకఫిల్ము ది పీపుల్ రిపబ్లిక్యన్- ప్రఖ్యాత భారత అణుశాస్త్రవేత్త డాక్టరు హోమీ జీవిత విశేషాలను చూపించే ఫిల్మ్ ఇది.

కొలంబో ప్రతిపాదనలపై ఎంతకాలం వేచి ఉండటం?

లోకసభలో పలువురి ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

చైనీయులు కొలంబో ప్రతిపాదనల అంగీకరించకుంటే ఆ ప్రతిపాదనలు బుట్ట దాఖలయినట్టేనని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు. చైనీయులు ఈ ప్రతిపాదనల అంగీకరిస్తారో లేదోనని ఎంతకాలము వేచి ఉండాలి దీనికేమైనా హద్దు ఉన్నదా? లేదా? అనిభయం గీర్ఘకాలము వేచి ఉండటమువల్ల మనకుకలిగే ప్రయోజనమేమి? అని హౌస్-సి-మాధుర్ ప్రశ్నించారు. ప్రధాని నెహ్రూ మనం ఎప్పటికీ వేచి ఉండాల్సిన ప్రశ్నేలేదని రక్షణ సర్దుబాట్లు చేసుకుంటున్నామని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలపై చైనా ప్రభుత్వ వైఖరిని గూర్చి వేయబడిన కొన్ని ప్రశ్నలకు ప్రధాని బి రాకు చెంది సభ చెదురోజులపాటు ఈ ప్రతిపాదనల చర్చించివదని మీకు అర్థము కాకపోతే చైనాకుప్రాని కనుక్కోండని ఒక కాంగ్రెసుసభ్యుని అన్నారు-

దీని పై ప్రొఫెసర్ రంగనాథ్ పాయ్ హేరాబాదువా త్రివేది ప్రధాని వైఖరిపై అడిగిన తెలిపారు-

"గత అక్టోబర్‌లో జరిగినదాడివల్ల భారతదేశంగుణపాఠాన్ని నేర్చుకోవలసి వచ్చింది. మేము మళ్ళీ మళ్ళీ దాడి చేస్తామని" చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్షులు ప్రకటించినట్లు వెలువడిన వార్తను హేంబారువా కొలంబో సభ దృష్టికి తెస్తూ ఈ ప్రకటనవల్లనయినా చైనా ఎట్టిధోరణిలో ఉన్నదో ప్రభుత్వము గమనిస్తున్నదా? అని ప్రశ్నించారు.

కొలంబో ప్రతిపాదనలకు ఈ ప్రకటనకు విధంగా సంబంధమో తమకు స్పష్టంకావడంలేదనిప్రధానిజవాబిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలు వదలుకొనేందుకు వీలయినా గడువు నిర్ణయించుకోబడినదా? అని కేశవమూర్తి స్వామి ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ ఇట్టిదేమీలేదని అని మనప్రయత్నాలకు, సన్నాహాలకు అడ్డురావడంలేదని అన్నారు-

ప్రధాని నెహ్రూ హౌస్-సి-హెడా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చైనా మనప్రతిపాదనల అంగీకరించిన అంగీకరించకున్నా మన రక్షణ ప్రయత్నాలలో భేదరా ఉండబోదన్నారు.

భారతీయులకు శిక్షణ తరగతులు

లండన్, ఫిబ్రవరి 25

నిరుద్యోగులయిన భారతీయులకు శిక్షణయిచ్చే తరగతులు బర్మింగ్‌హామ్ చేరువలో స్మెత్‌విక్‌లో ఫిబ్రవరి 18న ప్రారంభమయినది- జాతీయ సహాయ మండలి సలహా ననుసరించి ఏర్పడిన ఈతరగతులు 10 వరకు జరుగుతవి- పరిజ్ఞానం సంతృప్తికరంగా ఉంటే బ్రిటిష్ మిగతా ప్రాంతాలలో కూడా ఇట్టి తరగతులు ఏర్పాటుచేస్తారు.

కొద్దిగానైనా ఆంగ్లభాషా పరిచయం ఉంటేనే బ్రిటన్‌కు వలస వెళ్ళినవారికి ఉద్యోగావకాశాలుండవు- ఈ శిక్షణలంతా ఇంగ్లీషులోనే జరుగుతుంది. ఆంగ్లపదముల అర్థం విశదముచెయ్యడానికి నల్లబల్లపై బొమ్మలను, యితర ఇతర బొమ్మలనూ ఉపయోగించుతారు.

విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడడానికి మాతృభాషా ఆదిమంచీ ఆంగ్లంలోనే ఆలోచించి దానికి ఉపయోగపడుతుంది ఈపద్ధతి. తరగతులను స్మెత్‌విక్ కెరండరీ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ ఆర్. టి. బెల్ నిర్వహించుతున్నారు.

హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్స్

1961-62లో గడించినలాభాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

1961-62 సరిదత్సరములో హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్సు లిమిటెడ్ రు. 780.81లక్షల లాభాలనార్జించింది. 1960-61లో ఈసంస్థఆర్జించినలాభాలు రు. 61.79 లక్షలు.

ఈకంపెనీ 1961-62 నివేదిక నేడు లోకసభకు అందించబడింది.

భువనగిరి రైల్వే క్రాసింగు గేటు నిర్మాణం

త్వరలో సాగుతుందని అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి శ్రీమీర్ అహమ్మదలీఖాన్ వెల్లడి

హైదరాబాదు, ఫిబ్ర 25

నల్లగొండజిల్లా భువనగిరిలో రైల్వే క్రాసింగుగేటు నిర్మించే విషయంపై నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలసమయములో సభ్యులు ప్రశ్నల వర్షము కురిపించారు. ఈ సందర్భంలో రాష్ట్ర భవనాలు కమ్యూనికేషన్ల శాఖల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పిన జవాబులో భువనగిరిలో రైల్వే క్రాసింగుగేటు అతిత్వరలో నిర్మించబడుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి హామీ యిచ్చిందన్నారు.

ఈరైల్వే క్రాసింగు గేటు కొరకు రాష్ట్రప్రభుత్వము అప్రోచ్ రోడ్లను నిర్మించి నుమారు 10 యేరాడ్లు అయిందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి సభలో చెప్పారు. రైల్వే క్రాసింగు గేటు నిర్మించబడుతుందని పెక్కుహామీలు యిచ్చినప్పటికి అది యింతవరకు నిర్మించబడలేదన్నారాయన. రాష్ట్రమంత్రి శ్రీమీర్ అహ్మద్ అలీఖాన్ దీనికి బదులుచెబుతూ భువనగిరిలో రైల్వే క్రాసింగు గేటు నిర్మించుటకు అయ్యేఖర్చు మొత్తంలో రాష్ట్రమువాటా రూ. 80 వేలు డిపాజిట్టు చేయుమని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రమునకు తెలుపగా దానిని జమకట్టి గేటు నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసిందని కేంద్రమునకు పదే పదే గుర్తుచేయటము జరిగిందన్నారు. శ్రీ స్వర్ణవేమయ్య (కమ్యూ) రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భములో కేంద్ర ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటం యెప్పుడు ప్రారంభించిందని ప్రశ్నించగా దానికి రాష్ట్ర మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ యిచ్చిన సమాధానములో కొద్ది సంవత్సరాల క్రిందట రాష్ట్రము కేంద్రానికి రూ. 24 వేలు మొత్తము డిపాజిట్టుగా పరిపించని సవరించబడ్డ అంచనాలదృష్ట్యా మరో 6 వేలు రూపాయలుడిపాజిట్టుగా చెల్లించవలసివచ్చిందని యీ మొత్తంకూడ రెండేండ్ల నాడు జమచేయటము జరిగిందన్నారు. శ్రీ గోవిందరావు (కమ్యూ) రాష్ట్రములోగేట్లు లేకుండా యెన్ని రైల్వే క్రాసింగులున్నాయని ప్రశ్నించారు. ఈప్రశ్నకు జవాబు చెప్పడానికితమకు వ్యవధి కావాలని రాష్ట్ర కమ్యూనికేషన్లమంత్రి తెలిపారు.

రైల్వే క్రాసింగు గేటువద్ద నిల్చుండిని వుంటాలని కేంద్రము రాష్ట్రానికి తెలిపిందా అని శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య (ఇం) ప్రశ్నించగా అలాంటిదేజరుగలేదని కమ్యూనికేషన్లమంత్రి చెప్పారు. భువనగిరి రైల్వే క్రాసింగు గేటు విషయములో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ఆఖరుకు మైండర్ ఎప్పుడు పంపిందని పభాపతి శ్రీ వి.వి. సుబ్బారెడ్డి అడుగగా ఫిబ్రవరిలోనని మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పారు.

భద్రాచలరోడ్డు రైల్వేస్టేషను ఓవరు బ్రిడ్జి

శ్రీ పి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ కొత్తగూడెంలోని భద్రాచలమురోడ్డు రైల్వేస్టేషన్‌లో ఒకఓవర్ బ్రిడ్జినిర్మించవలసిందని కోరుతూ సింగరేణి కాలరీల కార్మికులుపంపిన మెమోరాండం ప్రభుత్వానికి అందిందన్నారు.

ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పరిస్థితులు చక్కబడ్డతర్వాత దీని నిర్మించాలన్న నిర్ణయము తీసుకోబడిందని ఆయన చెప్పారు.

శ్రీ సత్యనారాయణ యీసందర్భములో మాట్లాడుతూ కొత్తగూడెము ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రమని యిక్కడ కొత్తపరిశ్రమలు యేర్పాటు కావటంతో యీపట్టణం బాగా అభివృద్ధిచెందుతోందన్నారు. ఈపరిస్థితిలో యిక్కడ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలన్న అభ్యర్థనను తిరిగి పరిశీలించి దానిని వెంటనే అమలుకు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

భద్రాచలం రోడ్డుస్టేషనులో ఓవర్ బ్రిడ్జినిర్మించుటకయి రు 8.5 లక్షలు వ్యయంకాగలదని అంచనావేయబడిందని కమ్యూనికేషన్లమంత్రి చెప్పారు. ప్రస్తుత ఆర్థికపరిస్థితులనుబట్టి మూడవ పరణాళిక కాలంలో దీనిని అమలుకు తీసుకోవడం సాధ్యపడకపోవచ్చన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన.

ఈబ్రిడ్జిని నిర్మించే కార్యక్రమము నిర్వహించుటతోపాటు దీనికిసంబంధించిన అప్రోచ్‌రోడ్లు వేయుటకు కూడా సెంట్రల్ రైల్వే అధికారులు అంగీకరించారా అని శ్రీ సత్యనారాయణ ప్రశ్నించగా దానికి కమ్యూనికేషన్లమంత్రి అవునని జవాబుచెప్పారు.

నిజాంకాలేజి వార్షికోత్సవాలు

రాష్ట్ర ఆర్థికమంత్రిచే బహుమతి ప్రదానము

హైదరాబాదు, ఫిబ్రవరి 25

నిజాంకాలేజి వార్షికోత్సవాలు ముగింపు సందర్భంలో నిన్న సాయంత్రము పంక్తి అవరణలో జరిగిన సభకు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు- ఉత్సవ సందర్భములో నిర్వహించబడ్డ వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానము చేశారాయన-

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్. రఘువాధన్ అందచేసిన వార్షికనివేదికలో సంస్థ సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ యీసంవత్సరం సంస్థ ప్లాటినం జూబ్లీ (శతవ వార్షికోత్సవం) కూడ యీ ఉత్సవాలతో కలిసి వచ్చాయని యీ సందర్భములోఉత్సవాలను భారీయెత్తున జరపాలన్న ఉద్దేశమున్నప్పటికి దేశములో తలెత్తిన అశాంతర పరిస్థితులదృష్ట్యా వాటిని విరమించటం జరిగిందని కాలేజీతరపున విద్యార్థులు, సిబ్బంది సంయుక్తంగా రక్షణ నిధికి రూ. 8 వేలు విరాళం యివ్వటం జరిగిందన్నారు. ఈ కాలేజీలో 1243 మంది విద్యార్థులు చదువుతున్నారనీ వీరిలో 158 మంది విద్యార్థినులు కలరన్నారు. గత సంవత్సరపు యూనివర్సిటి పరీక్షలలో యీ కాలేజి విద్యార్థుల పరీక్షా ఫలితాలు తృప్తికరముగా వున్నట్లు పేర్కొంటూ వాటిని వివరించారాయన-

ఆర్థికమంత్రి తమ ప్రసంగములో క్రీడలను ప్రోత్సహించే యే సంస్థకయినా ముందు సహాయ మందచేయగలమన్నారు.

నిజాంకళాశాల చేస్తున్న కృషిని ప్రస్తుతిస్తూ యితర విద్యా సంస్థలు క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యత నివ్వటంలో ఈ సంస్థను ఆదర్శముగా తీసుకోవాలన్న ఆశ ప్రాయాన్ని వ్యక్తంచేశారాయన-

---

నిజామాబాదు స్వర్ణకారుల నిర్ణయం

సహకార సంఘ స్థాపనకు పూనిక

(మా ప్రత్యేక విలేఖరి)

నిజామాబాద్, ఫిబ్రవరి 25

నిజామాబాద్ పట్టణములో స్వర్ణకారులు దాదాపు 6 వందల మంది మాణిక్యప్రభువు మందిరములో సమావేశమయి నేటి అశాంతర పరిస్థితిలో బంగారం కంట్రోలు నిబంధనల మూలముగా బాటిల్లిన ఇబ్బందుల గురించి చర్చజరిపినారు.

తదుపరిఒక ఊరేగింపుగా జిల్లా కలెక్టర్ శ్రీ నటరాజన్ వద్దకువెళ్ళి ఒక మెమొరాండం సమర్పించారు.

కలెక్టర్ వారితో ముచ్చటిస్తూ స్వర్ణకారులంతా కలిసి ఒక సహకార సంఘమును స్థాపించి కొన్నట్లయితే ప్రభుత్వము తగువిధముగా సహకరించగలదని ఆయన హామీ యిచ్చారు.

స్వర్ణకారులంతా తిలక్ ఉద్యానవనము (పబ్లిక్ పార్కు)లో సమావేశమయి శిల్ప పారిశ్రామిక సహకార సంఘాన్ని స్థాపించుకొనుటకు నిశ్చయించుకొన్నారు.

ఈ ఊరేగింపునకు శ్రీయుతులు బందనకంటి నారాయణాచార్యులు, డి. వెంకటేశాచార్యులు నాయకత్వము వహించారు.

నదీజలాల వివాదంపై కేంద్ర నిర్ణయం త్వరలోనే వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

కృష్ణా, గోదావరి నదీ జలాలపై గుల్జారీలాల్ కమిషన్ రిపోర్టు, భారత ప్రభుత్వ నిర్ణయాలు సమీప భవిష్యత్తులో ప్రకటింపబడుతాయని నేడు రాజ్యసభలో దేవకీ నందన్ నారాయణ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి ఒ. వి. అలగేశన్ సమాధానమిచ్చారు.

ఈ వివాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపుల జరిపి ఒక పరిష్కారాన్ని సాధించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదన్నారు వీరు.

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అభిప్రాయానికి రాలేని అంశాలపై కేంద్రం తన నిర్ణయాన్ని ఇవ్వగలదన్నారు.

విప్లవ వీరుడు శ్రీ కేదారనాథ సైగల్ మృతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 25

మాజీ విప్లవ వీరుడు, మాజీ పంజాబ్ ఎం. ఎల్. ఏ అగు శ్రీ కేదార్ నాథ సైగల్ నేటిపాయంత్రముగుండెపోటు వ్యాధితో తన 68 వ యేట మరణించారు.

నిజామాబాదులో ప్రైవేటు నూలుమిల్లు

రూ. 50 లక్షల ఖర్చుతో నెలకొల్పబడుతుందని శ్రీ వై. రామకృష్ణప్రసాద్ వెల్లడి

హైద్రాబాదు, ఫిబ్ర 25

నిజామాబాద్‌లో ఒక ప్రయివేటు నూలు మిల్లు "వెంకటరత్నాంబబెక్సుటైల్స్" అను పేరుతో త్వరలో స్థాపించబడుననీ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ యస్. ఆర్. వై. రామకృష్ణ ప్రసాద్ మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ మూలమిల్లులో 12000కదురుళ్ళు ఉండగలవనీ. 50.00,000రూపాయల పెట్టుబడి ధనంతో నెలకొల్పబడుతుందని. 1964 మధ్యలో యిది ఉత్పత్తిని ప్రారంభించగలదని కూడా చెప్పారు ఆయన.

వాంచేడ్, నిర్మల్. వర్నని, బైన్సా ఆదిలాబాదు ప్రాంతాలలో పండించే ప్రత్తిని ఈ మిల్లులో వినియోగిస్తారనీ, 26 వ నెంబరు నూలు తయారుచేయబడుననీ ఆయన పేర్కొన్నారు.

ఈమిల్లు డైరెక్టర్ బోర్డులో యీ క్రిందివారు ఉన్నారు;

శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాదు, (చల్లపల్లి మగర్స్- సారథి స్టూడియోస్ డైరెక్టర్), శ్రీ యల్. వి. పి. వి. చలపతిరావు, శ్రీ సర్వారాయ మగర్స్, శ్రీ సర్వారాయ టెక్సుటైల్స్, శ్రీ సర్వారాయ పబ్లిసిటీ డైరెక్టర్), శ్రీ యస్. ఆర్. వై. రామకృష్ణప్రసాదు (సారథిస్టూడియోస్ సారథి ఫిల్మ్స్, కొహినూరు కన్‌ఫెక్షనరీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చల్లపల్లి మగర్స్, ఆంధ్రాసైంటిఫిక్ కంపెనీ, ఆంధ్రాపింటర్సు డైరెక్టర్. శ్రీ ఎస్. రామాచారి ఆంధ్రాబ్యాంక్ డిప్యూటి చైర్మన్, హిందుస్థాన్ లిడియల్ ఇన్సూరెన్సు కంపెనీ డైరెక్టర్), శ్రీ కిషన్ లాల్ గోయంక(విరాఇండస్ట్రిస్ డైరెక్టర్).

ఈ నూలు మిల్లువల్ల చేనేత పరిశ్రమకు, ఇటు రాష్ట్రం పారిశ్రామికవంతమవడానికి ఎంతో దోహదము చేయగలదని, నిరిసిల్లా, కరీంనగరు ప్రాంతములోని చేనేత వాళ్ళకు ఇట్టి మిల్లులో ఉత్పత్తి అయిన నూలు వినియోగపడగలదనీ శ్రీ రామకృష్ణ ప్రసాదు చెప్పారు.

రాష్ట్రంలో సాలినా ఒకటన్నర లక్షల చేళ్ళ ప్రత్తి ఉత్పత్తి అవుతున్నదనీ, కాని మన రాష్ట్రములో వినియోగించుటకు మిల్లు లేక ఇతర ప్రాంతములకు ఎగుమతి చేయడము జరుగుచున్నందున రాష్ట్రములో నీటి పారుదల పథకాలు, ప్రాజెక్టులు పూర్తిచేయబడినప్పుడు ప్రత్తి ఇంకా ఎక్కువ పండగలదనీ, అదనపు నీటి పారుదల సౌకర్యంవల్ల మూడున్నర లక్షలచేళ్ళు ప్రత్తి మరింత పండించడం జరుగుతుంది అని అన్నారు.

రాష్ట్రములో ప్రస్తుతము 14 నూలు మిల్లులు మాత్రమే ఉన్నాయి. వీటిలో రెండు లక్షల కదుళ్లు నెలకొల్పారు.

మన ఇరుపక్క రాష్ట్రాలయిన మద్రాసు, మహారాష్ట్ర, గుజరాతులలో నూలుమిల్లులుతక్కువసంఖ్యలో ఉన్నాయనీ. "మద్రాసు రాష్ట్రంలో మధురై, కోయంబత్తూరులలో ఉన్న ఒకే యూనిమాన్యం క్రింద ఉన్న కదుళ్ళ సంఖ్యకంటె మనరాష్ట్రంలో తక్కువేనని అయనతెలిపారు.

చేనేతపరిశ్రమవిషయంలో రాష్ట్రం ప్రథమ స్థానమునందుకొన్నదనీ ప్రతి సంవత్సరమునకు పది లక్షల పౌనుల నూలు మనకు కావలయునని కాని మూడులక్షలపౌనుల నూలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది.

ప్రతిపక్ష మన రాష్ట్రం ఇతర ప్రాంతాల నుంచి 12కోట్లరూపాయలవిలువగల నూలును దిగుమతిచేసుకొంటున్నదనీ ఇతరరాష్ట్రాలనుంచి నూలుతెచ్చు వచ్చేవరకు20రూపాయలుఖరీదుకన్నా రవాణా ఖర్చు ఎక్కువ అగుచున్నదనీ రోజురోజుకూ నూలుకు గిరాకీ ఎక్కువగా పెరుగుతున్నదని చెప్పారు.

కొత్తూరు గ్రామంలో అత్యవసర సంఘం ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 25

మేడ్చెల్ తాలూకా కొత్తూరు గ్రామంలో గత నెల 26వ అత్యవసర సంఘ మేర్పాటు చేయబడినది. ఈ సంఘకార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు నియమితులయినారు. సంఘ అధ్యక్షుల గ్రామప్రజలు శ్రమదానముద్వారా కొత్తూరు నుంచి లాలగుడివరకు రోడ్డు నిర్మించుచున్నారు. సంఘసభ్యులుగా నియమితులయిన వారిపేర్లుయివి. అధ్యక్షులు కార్యదర్శి శ్రీ వి. శాకర్ రావు, శ్రీ చిన్నిపెద్ది రెడ్డి, కోశాధిపతి శ్రీ వల్యాల శంకరయ్య మరో18మంది సభ్యులుగా నియమితులయినారు.

స్వర్ణకారులకు మహారాష్ట్ర ప్రభుత్వ సహాయం

పక్షంరోజుల్లోగా ప్రభుత్వనిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 25

భారత ప్రభుత్వపు బంగారము కంట్రోలు నిబంధనలవల్ల ఇబ్బందుల పాలయిన 40 వేల స్వర్ణకారులకుఇవ్వగల ఆర్థిక తదితర సహాయాన్ని గూర్చి పక్షం రోజుల్లోగా మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

నేటి ఉదయం మహారాష్ట్ర సచివాలయంలో కార్మిక మంత్రి ఎం. జి. మానే స్వర్ణకారుల ప్రతినిధి వర్గానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ఈ హామీని అందచేశారు. స్వర్ణకారుల ప్రతినిధులు కార్మికమంత్రితో మూడు గంటలసేపు సమావేశమై తమ ఇబ్బందుల నివేదించుకున్నారు.

మహబూబునగరలో 2[illegible] వన్నె బంగారు నగలు పట్టుబడి

హైదరాబాదు, ఫిబ్రవరి 25

మహబూబ్‌నగర్ ప్రాంతములో మూడుకంపాలిదుకాణాలనుండి కేంద్ర ఎక్సయిజుఅధికారులు 22వన్నె బంగారంతో తయారుచేసిన 250 గ్రాముల నగల్ని వశపరచుకున్నారు.

సెంట్రల్ రైల్వే నోటీసు

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునదేమనగా – ఇప్పటివరకూ సెంట్రల్ రైల్వే షోలాపూర్ డివిజన్‌లోని స్టేషన్‌లకు బుక్ చేయబడిన సరుకుల్లో చెడిపోయిన వాటికి, నష్టపోయిన వాటికి సంబంధించిన నష్టపరిహారపు క్లెయిములను లోంబాయి (వి.టి) లోని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (క్లెయిమ్స్) పరిశీలిస్తున్నారు. 1963 మార్చి 1 నుండి యీ క్లెయిములను సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ సూపరింటెండెంట్ పరిష్కరిస్తారు.

ఈద్ శుభాకాంక్షలు

10 వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్ (మద్రాసు) సమర్పించు:

హమ్ రాహి

తారా రాజేంద్రకుమార్, జమున, మహమూద్, సుజాత, తెలి, నజీర్ హుస్సేన్, ఆగ.

అశోక్ అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 9-15, 6-30, 9-30

అంజలి టాకీసులో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు.

ఫోన్ నెం. 74815

రెండు థియేటర్లవద్ద అందమైన హమ్‌రాహి క్యాలెండర్లు కొనండి

వ్యవసాయిక గృహనిర్మాణ సహాయ పథకాలకు ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామికగృహనిర్మాణ సహాయ పథకాల పద్ధతిలోనే కోటి కార్మికుల గృహనిర్మాణ పథకాలకుకూడా కేంద్రము ధనసహాయం చేయాలి.

పై పథకాల కింద నిర్మించిన గృహాలను రాష్ట్ర ప్రభుత్వాలు చవుక అద్దెకు లేక పూర్తిఖరీదుకు రక్షణశాఖ ఉద్యోగులకు యివ్వవచ్చును.

గృహనిర్మాణ సహకార సంఘాల పాలన, ఆర్థికవిషయాలను పరిశీలించి వాటి అభివృద్ధికి తగు సూచనలు చేసేందుకుగాను ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని కూడా ఈ వేళ రాజ్యసభలో తెలియజేశారు.

ఆడ్వాన్సుబుకింగ్

ఉన్నత 2 తరగతులకు

ప్యాలెస్-హైదరాబాద్

(ఈ 10 మంది 1 గం॥ మరియు ఆటల వేళలలో)

అజంతా-సికింద్రాబాద్

(ఆటల సమయములలో)

మార్చి 1, 2, 3 తేదీల్లో ప్రతిరోజు 4 ఆటలు:

12-15, 3-15, 6-30, 9-30 గం॥

గ్రహాస్త్రి



అత్యద్భుత సాహసోపేతమైన కుటుంబ గాథా చిత్రము

a జెమినీ పిక్చర్

సంగీతం రవి · పాటలు సుధీర్ · మాటలు పండిత్‌ముఖ్‌రాంశర్మ · దర్శకత్వం కిషోర్ సాహూ

ఈద్ శుభాభినందనలు

నేటి రాత్రి నేటి రాత్రి

జీవి ఫిలిమ్స్ సమర్పించు:

మేరీ సూరత్ తేరీ ఆంఖేం

తా॥ అశోక్‌కుమార్, ప్రదీపకుమార్, మాధురి, ఉచలసహదేవ్ అసోపాలేథ్.

దర్శకత్వం: ఆర్. కె. రఖన్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

నౌరంగ్ (ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్. నటరాజ్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

ఆడ్వాన్సుబుకింగ్ నౌరంగ్‌లో ప్రతిరోజు ఉ॥ 11-00 గం॥ నుండి సా॥ 1-00 గం॥ వరకు మరియు ఆటల సమయములలో కలదు.

నటరాజ్‌లో ఆటల సమయములలో

— వాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

అరుణా ఫిలిమ్స్:

సోమవారవ్రత మహాత్మ్యం

తా॥ శాంతారావు, రమురామయ్య, సూరిబాబు, మిక్కిలినేని, బాలకృష్ణ, సత్యనారాయణ, వంగర, దేవిక, అదోని లక్ష్మి, కనకప్రభ, అరుణశ్రీ.

దర్శకత్వం: ఆర్. యం. కృష్ణస్వామి సంగీతం: వేణు

కమల్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు శ్రీనివాస్ పిక్చర్స్ ప్యాలెస్-వరంగల్.

— వూర్లా పిక్చర్స్ విడుదల.

కొలంబో ప్రతిపాదనలపై ఎంతకాలం వేచి ఉండటం?

14 వ సంయుక్త వారం

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్- హైదరాబాద్

8 ఆటలు: 2-45, 6-15, 9-30

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-30, 9-45

—విజయ విడుదల

ఈద్ శుభాభినందనలు

పద్మిని పిక్చర్స్ (మద్రాస్) సమర్పించు:

దిల్ తేరా దీవాన

13 వ వారం!

జమ్‌షుద్ మహల్- వర్‌కండిషన్డు, హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

దిల్ తేరా దీవాన క్యాలెండర్ పోటీ

దిగువ సుదాహరించిన దిల్ తేరా దీవాన పాటలను మీకు వచ్చిన వరుసలో కూర్చి పోటీలో గెలవండి.

మా సొల్యూషన్ ప్రకారం మీ సమాధానములు సరిగా వున్న యెడల మాలాపిస్తాయొక్క అందమైన మ్యూజికల్ క్యాలెండర్ ఉచితముగా పొందవచ్చును.

(1) ధడక్ నే లగ్తా హై మేరా దిల్
(2) జానే వఫా జానే జహాం
(3) నజర్ బదాకర్ చలే గయే
(4) దిల్ తేరా దీవాన
(5) ముఝే కిస్నా ప్యార్ హై తుంసే
(6) కిసీ పే మేరే కుఛ్
(7) మాసూమ్ మెహర్ యే జాతిల్.

మీ సమాధానములు దిగువ అడ్రసుకు పంపండి:

మెసర్స్ రాజశ్రీ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్

పి. బి. నెం. 78.

8 - రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ (ఆం. ప్ర)

Edited printed and pblished by N. Neothm Reddy M. A tor the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)